ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురు వారం, ఫిబ్రవరి **05, 2009**

ఏడవ సమావేశము, సంపుటము **I** సంబరు **3**

సర్వధారినామ సంవత్సర మాఘ శు. **10- 11.**

**THRESDAY, THE 5th FEBRUARY, 2009**

**SEVENTH SESSION, VOLUME I, NO.3**

**16 MAGH, 1930 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – **500 004.**

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **సంయుక్త కార్యదర్శి** | : | శ్రీ డి. శివరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| | | శ్రీమతి వి. ప్రభ |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **మార్షల్** | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## గురు వారం, ఫిబ్రవరి 05, 2009

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము :
   విషయము : వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు :

3. సభా సమక్షంలో ఉంచిన పత్రములు :

4. అనధికార కార్యక్రమము :
   విషయము : హైదరాబాదులో సుప్రింకోర్టు బెంచిని ఏర్పాటు చేయడం గురించి.

5. 2009 -2010 సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (ఓట్ – ఆన్ - అకౌంటు) సమర్పణ.

6. అనుబంధము

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2009, ఫిబ్రవరి 5 వ తేది, గురువారము**

**ఏడవ సమావేశపు మూడవ రోజు**

**(సభ ఉదయం గం.10.00 లకు సమావేశమైంది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

<u>సభాకార్యక్రమము</u>

**విషయము: వాయిదా తీర్మానముల అనుమతి గురించి**

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ): అధ్యక్షా, ఇది 45వేల మంది ఎస్.సి. ఎస్.టి. బి.సి. మరియు మైనారిటీ లైన గ్రామ సేవకులకు సంబంధించిన అంశం. గ్రామ సేవకుల సమస్యల పరిష్కారం కోసం చర్చించడానికి ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

(అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లీ): అధ్యక్షా, గ్రామ సమస్యల పరిష్కారం కోసం చర్చించడానికి ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. గతంలో కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మ్యానిఫెస్టోలో కూడా వీరి విషయం పెట్టుకొంది. ఈ అంశంపై చర్చించడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము.

MR.CHAIRMAN : That was referred under Rule 70 coming before the House on Monday. It can't be two immediates.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, రెండు నిమిషాల పాటు మాట్లాడడానికైనా అవకాశం ఇవ్వండి.

MR.CHAIRMAN : I will post it soon.

శ్రీ చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం) : అధ్యక్షా, అమెరికాలో మరో తెలుగు ఎన్.ఆర్.ఐ. చనిపోయాడు. ఆయన మామూలుగా చనిపోలేదు. చంపివేయబడ్డాడు. గత ఆరు మాసాల్లో ఇప్పటి వరకు ఎనిమిది మంది చనిపోయారు. ఎన్.ఆర్.ఐ.లను చంపడానికి గల కారణాలేమిటి? సిలీకాన్‌వ్యాలిని ఎవరైతే నిర్మించారో, ఆ దేశంలోనే తెలుగు వారిని చంపడానికి కల కారణాలేమిటో, భారత ప్రభుత్వం యిన్క్వైరి జరిపి, మన తప్పులు ఉంటే మనకు చెప్పాలి, గవర్నమెంట్ ఆఫ్ అమెరికా తప్పు చేస్తుంటే, లేక ప్రజలు తప్పు చేస్తుంటే తెలియజేయాలి. అసలు ఈ సంక్షోభానికి కారణాలేమిటన్న దానిపై ఒక ఎంక్వైరీని కండక్ట్ చేసి, గ్లోబల్ వార్నింగ్ పెట్టాలని తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN: I am not allowing, but the matter is important, we will discuss it later. You cannot take the time of the House like this.

శ్రీ బి. మోహనరెడ్డి (మెదక్, నిజమాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్): అధ్యక్షా, మూడు లక్షల మంది టీచర్లకు ప్రమోషన్స్ ఆపేశారు. దీని వల్ల గవర్నమెంట్‌కి నష్టం వస్తుంది. మూడు లక్షల మంది టీచర్స్‌కి నష్టం జరిగిన తరువాత డైరెక్టర్ ఎట్లా తీసుకొన్నారు?

MR.CHAIRMAN: Please take your seat. You are going out of the way. Nothing will go on record. You have not given adjournment motion. You have not come. Alright, I will adjourn the House for the day. There is a rule procedure, you come with the motion, I will ask the Government. You cannot just come and discuss whatever you want.

శ్రీ బి. మోహనరెడ్డి : అధ్యక్షా, పాఠశాల విద్య శాఖామంత్రి, డైరెక్టర్ వచ్చి సమాధానం చెప్పాలి. అప్పటి వరకు సభ నడిపించేది లేదు. ముఖ్యమంత్రి గారు చెప్పిన తరువాత, ప్రమోషన్స్ ప్రక్రియ ఆపడానికి డైరెక్టర్ ఎవరు?

(సభ్యులు శ్రీ బి. మోహన్ రెడ్డి, పాటూరి సుధాకర్‌రెడ్డి మరియు గాదె శ్రీనివాసులు నాయుడు పోడియం వద్ద బైఠాయించారు.)

MR. CHAIRMAN : You have not given any paper before the House. I am not allowing this.

(అంతరాయం)

శ్రీ బి. మోహన్‌రెడ్డి : మూడు సంవత్సరాల నుండి ప్రమోషన్స్‌లేవు. ప్రమోషన్స్ ప్రక్రియను ఆపడానికి ఆ ఐ.ఏ.ఎస్. అధికారికి ఏమి అధికారం ఉంది? ప్రభుత్వా న్ని ఆయన నడుపుతున్నారా? లేక మంత్రి నడుపుతున్నారా?

MR.CHAIRMAN: I am not allowing.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : మీరు ఆ విధంగా అనుకొంటే అనుకోండి.

MR.CHAIRMAN: You have not given any paper.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (రవాణాశాఖ మంత్రి): అధ్యక్షా, మోహన్‌రెడ్డి గార్కి మనవి చేసేదేమంటే, ప్రస్తుతం వారు లేవనెత్తిన అంశాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళతాను. మంత్రి తో కూడా మీటింగ్ పెట్టమని అడుగుతాను.

MR.CHAIRMAN: There is no paper given to me. You cannot raise the matter, without giving any paper.

శ్రీ పాటూరి సుధాకర్‌రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు): అధ్యక్షా, నిబంధన 311 క్రింద తీసుకోమని ఇంతకు ముందు తమకు వ్రాసి ఇచ్చాం కదా.

(అంతరాయం)

MR.CHAIRMAN: Five minutes back you have given, I told you that I will post it under 311. Why do you do this? There must be understanding between you and me. The House must use the time properly. Please go to your seat.

(అంతరాయం)

శ్రీ బి. మోహన్‌రెడ్డి : నాలుగు సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ లేవు. ముఖ్యమంత్రి గారు దయతో ఆదేశాలు ఇచ్చారు. ఒక అధికారికి ప్రభుత్వ ఆదేశాలను ఆపే అధికారం ఉందా? విద్యా శాఖ మంత్రి గార్ని సభకు పిలిపించండి. మేము సభలో ఉండి ఉపాధ్యాయులకు న్యాయం చేయకపోతే లాభం ఏమిటి?

MR. CHAIRMAN : Yesterday Education Minister was there, but you were not there. Please go to your seat.

ఉ. 10.10

Five minutes back you have given. I will post it under "311". The House must use the time properly. Please go to your seat.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, గవర్నమెంటు మీద ఒక అధికారికి ఎందుకు కక్ష? మాకు రూల్స్ తెలియవు. తెలియకపోతే మీరు సస్పెండ్ చేయండి. వెళ్లిపోతాము. రాష్ట్రంలో లక్షలాది మంది టిచర్సు వున్నారు. వారికి ప్రమోషన్సు రావడం లేదు.

ముఖ్యమంత్రిగారిని పిలిపించండి. మంత్రి గారిని ఇక్కడకు పిలిపించండి. డైరెక్టరును పిలిపించండి. గవర్నమెంటుకు వ్యతిరేకంగా ఒక అధికారి ఎందుకు పని చేస్తున్నారు? ఈ విషయాలను గురించి మేం ప్రత్యేకంగా చెప్పడం కూడా జరిగింది.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి (వ్యవసాయ శాఖమంత్రి): మోహన రెడ్డి గారూ, నా అప్పీలు వినండి. మై సిన్సియర్ అప్పీల్ ..... నా సిన్సియర్ అప్పీల్ ఏమిటంటే మీరు యిక్కడ ముఖ్యమైన విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. ఛైర్మన్ గారు రెండు ఆప్షన్స్ యిచ్చారు. ఒకటి మీరు యిచ్చిన 311 ను రేపే పోస్టు చేస్తామంటున్నారు. కనీసం దానికైనా దయచేసి మీరు కన్సీడ్ అవ్వాలి. లేదూ అత్యవసరం అంటే, క్యాబినెట్‌లో మేం కూడా వున్నాం కాబట్టి ఎడ్యుకేషన్ మినిస్టర్‌ని మేం రిక్వెస్ట్ చేస్తాము. ఎడ్యుకేషన్ మినిస్టరు గారిని పిలిపిస్తాము. ఈ రోజే మిమ్మల్ని, సంబంధిత అధికారులను పిలిపించి మీటింగు పెట్టిస్తాము. మిమ్మల్ని పిలిపించి మంత్రి గారితో మీటింగ్ పెట్టిస్తాము.

(గౌ. సభ్యులు శ్రీ బి.వి. మోహన్ రెడ్డి, శ్రీ పాతూరి సుధాకర రెడ్డి, శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ఛైర్మన్ పోడియం నుంచి సభ బయటకు వాకౌట్ చేశారు.)

సార్ చిన్న రిక్వెస్ట్ సార్. ఎక్కువ సమయాన్ని తీసుకోను. 5 వ ప్రశ్న చివరి ప్రశ్న, మీరు అనుమతిస్తే దానిని మొదటిగా తీసుకుంటే నేను ఆన్సర్ చేస్తాను.

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు</u>

విషయము: యాంత్రీకరణ వల్ల వ్యవసాయ కార్మికులకు కలుగుతున్న నష్టం

Q.No.25 (2295)

శ్రీ బి. కమలాకర రావు (నామినేటెడ్):
గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ. రాష్ట్రంలోని రైతులు పంట కోత యంత్రాలను ఉపయోగిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. వ్యవసాయ కార్యకలాపాలలో నిమగ్నులై వున్న వ్యవసాయ కార్మికులు యాంత్రీకరణ వల్ల వారి జీవనోపాధికి కోల్పోతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ. అయితే, ఈ విషయంలో తీసుకోవాలని ప్రతిపాదించిన చర్య లేమిటి?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి): అధ్యక్షా,

అ. అవునండీ.

ఆ. కాదండీ.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి. కమలాకర్ రావు : అధ్యక్షా, ఈ కాలంలో ఈ అగ్రికల్చర్ లేబరర్స్ వున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఈ మెషనరీ వాడకంతో అగ్రికల్చర్ లేబర్‌కు వృత్తిలో వేరే విధమైన అనుభవం లేక పని లేకుండా వుండవలసి వస్తోంది. రూరల్ అగ్రికల్చర్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీం కింద ఉద్యోగాలు దొరికినా కూడా, ఈ కాలంలో రకరకాల పనులు అంటే జలయజ్ఞం మిగతా స్కీముల్లో వారికి పనులు దొరకడం జరుగుతోంది. ఫరవాలేదు. కాని రేపటి కాలం గురించి ఏమిటి? దీనిని ఉద్దేశించి మన సెంట్రల్ గవర్నమెంట్‌లో రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ కింద ఈ మిషన్సు వాడ వద్దు అని మొన్న మన గవర్నరు గారి ప్రసంగంలో కూడా చెప్పడం జరిగింది. వారి ప్రసంగంలో చాలా స్పష్టంగా వుంది. అక్కడ వున్న రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీం ప్రకారం మిషన్సు వాడ వద్దు అన్న పథకం వుంది. దాని మాదిరిగానే, మనం కూడా ఏదైనా ప్రక్రియ ఈ వ్యవసాయ కూలీలకు చేయగలమా అన్న విషయాన్ని గవర్నమెంటు పరిశీలించాలని , దాని గురించి ప్రభుత్వం ఏమైనా చేయబోతున్నదా? ఆ విషయాన్ని గురించి తెలియజేయ వలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, రైతు – రైతు కూలీ అనేటువంటిది అవినాభావ సంబంధం కలిగివున్నది. వారి ఇద్దరి మధ్య వున్న అనుబంధాన్ని ఎవరూ విడదీయలేరు. విడదీయరాదు కూడా. నేను గౌరవ సభ్యులకు మనవి చేసేది. ఈ రాష్ట్రంలో గాని, భారత దేశంలో గాని, సోనియా గాంధీ గారి నాయకత్వంలో

వ్యవసాయ కూలీలకు ఏ పరిస్థితిలోనూ మైగ్రేషన్ అన్నదానికి అవకాశం లేకుండా వారికి ఒక చట్టబద్ధత కల్పించి వాళ్ల ఊరిలోనే వారు అగ్రికల్చర్ రిలేటెడ్ పనులు చేసే విధంగా మహత్తరమైన అవకాశం కల్పించబడింది. మన రాష్ట్రంలోనే గత మూడు సంవత్సరాలలో ఇప్పటికి రూ. 5 వేల కోట్లు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 75 లక్షల .....

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, ఇక్కడ వున్న ప్రశ్నకూ మంత్రి గారు చెప్పే అంశాలకూ సంబంధం లేని విధంగా వారు సమాధానం చెబుతున్నారు. ఈ ప్రశ్న యొక్క స్కోప్ చూడండి. In what way it is concerne? He is exceeding his limits. యాంత్రికీకరణ గురించి చెప్పండి. మాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : నో నో . నేను క్వశ్చన్‌కే పరిమితమై సమాధానం చెబుతున్నాను. దయచేసి సభ్యులు క్వశ్చన్ అడిగినప్పుడు మీరు వినలేదనుకుంటాను. వారు ఆ విషయం చెప్పారు. కాదు కాదు, ఎన్.ఆర్.ఇ.జి లో యంత్రాలు ఉపయోగించే దాని గురించి వారు చెప్పారు. ప్రశ్న వేసినప్పుడు దానికి సమాధానం చెప్పకపోవడం సరైంది కాదు. మీకు ఇబ్బంది వుంటే నేనేమీ చేయలేను. అయితే వారు అడిగింది వ్యవసాయ కూలీలు రీప్లేస్ అయ్యేటువంటి ప్రమాదం వుందా అని. నేను అందుకు సమాధానం చెబుతున్నాను. వ్యవసాయ కూలీలకు నూటికి నూరుపాళ్లూ భద్రత కల్పిస్తున్నాము.

గతంలో వ్యవసాయ కూలీలు మైగ్రేషన్ వెళ్లడం అనేది జరిగేది ఈ రోజు రివర్స్ మైగ్రేషన్ వుంది. అనంతపూర్, మహబూబ్ నగర్ జిల్లాలకు కూడా ఈ రోజు ఇతర ప్రాంతాల వారు వచ్చి అక్కడ పని చేసే పరిస్థితి కలుగుతున్నది. Absolutely no migration, ఎన్.ఆర్.ఇ.జి. లో యంత్రాలు వాడేటువంటి పరిస్థితే లేదు. రెండవది. గౌరవ సభ్యులు అడుగుతున్నది వ్యవసాయంలో ఈ యంత్రాలు వాడకుండా వుండటానికి ఆస్కారం వుందని. ఈ విషయం తమకు తెలియంది కాదు నేను గౌరవ సభ్యులకు మనవి చేసేది రోజు రోజుకూ వ్యవసాయ ఖర్చులు పెరిగిపోతున్నాయి. ఆ ఖర్చులను అంటే విద్యుత్, నీరు ఇంకా ఇతర ఖర్చులను, ఇతర ఇన్‌పుట్స్‌ను నియంత్రించడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఏమైనా చేయగలుగుతామేమో గాని, కూలీల విషయంలో మాత్రం ఈ రోజు తప్పని సరిగా రైతుల మీద బరువు పెరుగుతున్నది. భారం పడుతోంది. రైతులలో ఏదైనా ఆక్రోశం వుంటే ఈ కూలీ రేట్లు విపరీతంగా పెరగడం మూలంగానే. Thanks to NREG, effective implementation కాబట్టి ఇందులో యాంత్రీకరణ తీసుకు రాకపోతే వ్యవసాయమే సింక్ అవుతుంది. కాబట్టి, యాంత్రీకరణ తప్పనిసరి అధ్యక్షా. స్వామి నాథన్ కమిషన్ కూడా వారి రిపోర్టులో ఈ యాంత్రీకరణ తప్పనిసరిగా పెద్ద ఎత్తున తీసుకు రావాలని రెకమెండ్ చేయడం జరిగింది. అందుకు సంబంధించి, తెలుగు దేశం గత 5 సంవత్సరాల కాలంలో కేవలం రూ. 8 మాత్రమే ప్రభుత్వ సబ్సిడీ ఈ యాంత్రికీకరణ కోసం పెడితే, మేము ఇప్పటికే రూ. 275 కోట్లు పెట్టడం, యంత్రాల కోసం దాదాపు 7 లక్షలు ఫార్మ్ ఇంప్లిమెంట్స్ ఇవ్వడం జరిగింది. రైతులనుయాంత్రీకరణ విషయంలో పెద్ద యెత్తున ఆదుకోకుండా పోతే రైతు ఇబ్బంది పడతాడని, ఖచ్చితంగా చేయాలని. At the same time we assure you, వ్యవసాయ కూలీ ఏ ఒక్కరికీ కూడా మాకు పని లేదనే విధంగా ఉండకుండా వారికి ఈ ప్రభుత్వం రక్షణ కల్పించే విధంగా బాధ్యత తీసుకుంటుంది.

శ్రీ జల్లి విల్సన్ (అసెంబ్లి): అధ్యక్షా, వ్యవసాయ రంగంలో సంక్షోభం అదంతా వేరే. వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాన్ని కూడా యివ్వలేని పరిస్థితిలో వ్యవసాయ కూలీలు పనికి వెళ్లడానికి అవకాశం వుంటుంది. అలాగే నల్గొండ జిల్లా వంటి చోట విపరీతమైన యంత్రాల వాడకం వల్ల వ్యవసాయ కూలీలకు పనులు లేకుండా పోతున్నాయి. ఈ వ్యవసాయ రంగంలో యంత్రాలను నియంత్రించడానికి గాని, నిర్వీర్యం చేయడానికి గాని ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటున్నదా అన్నది మంత్రి గారు తెలియజేయాలి. అలాగే వ్యవసాయ కూలీలకు భద్రత కల్పించడం గురించి. అలాగే ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం ఖచ్చితంగా కూలీలకు యిచ్చే విధంగా ఏమైనా చర్యలు తీసుకుంటుందా?

ఉ. 10.20

శ్రీ బి. కమలాకర్ రావు: అధ్యక్షా, వ్యవసాయ కూలీలకు చట్టబద్దత ఉందన్నారు. అవి ఏ చట్టాలో వాటి గురించి చెబితే బాగుంటుంది. రెండవది, వ్యవసాయ కూలీలకు రాబోయే కాలంలో ప్రత్యామ్నాయ ట్రైనింగులను ఏమైనా ఇస్తున్నారా? ఆ వ్యవసాయ కూలీలు ఆ వ్యవసాయ పరిధిని దాటి వేరే వృత్తిలోకి చేరడానికి మన ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తోందా? నేను మంత్రిగారు చెప్పిన దానితో ఏకీభవిస్తున్నాను. వ్యవసాయంలో కొంత మెకనైజేషన్ తప్పనిసరిగా రాబోతుంది, వస్తుంది. ప్రత్యామ్నాయంగా వ్యవసాయ కూలీలకు మనం ఏమిచేస్తాం? వ్యవసాయ కూలీలు ఆ వ్యవసాయ పరిధిని దాటి, వేరే స్కిల్స్‌లో వారిని డెవలప్‌చేసే ప్రక్రియను ఏమైనా మనం చేస్తున్నామా? మంత్రిగారు చట్ట ప్రకారం అన్నారు. ఆ చట్టం గురించి మాకు తెలియదు. I am very happy that we are able to give guarantee to the labour through the legislation, through Government. But let me have the benefit of knowing of all those Acts.

శ్రీ ఆర్.పద్మరాజు (అసెంబ్లి): అధ్యక్షా, ఈ మధ్య కాలంలో వరి కోతకు ఉపయోగించే యంత్రాలను కాస్త, ఇంట్రడ్యూస్ చేయడం వల్ల, రాష్ట్రంలో ముఖ్యంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో ఉన్న రైతాంగానికి వరి కోత ఒకే సమయంలో వస్తుంది. వచ్చినప్పుడు, రైతులకు, రైతు కూలీల సమస్య ఎక్కువగా ఉంటుంది. ఆ కొరత కారణంగా రూ.100 ఉన్న కూలి కాస్త, రూ.200 నుండి రూ.250 వరకు ఇచ్చి కోతకోయించాల్సిన పరిస్థితి వస్తుంది. ముఖ్యంగా తీర ప్రాంతాలలో ఉన్న ఈ జిల్లాల్లో వర్షంగాని, తుఫానుగాని వచ్చినప్పుడు ఈ సమస్య మరింత ఉధృతం అవుతుంది. ఒక్కొక్కసారి రైతులకు ఆ పంటను కోయడం కూడా నష్టమే అనే భావన కలుగుతుంది. గౌరవ మంత్రిగారి స్టేట్‌మెంట్‌ను నేను సపోర్ట్ చేస్తున్నాను. కొంత మేరకు యాంత్రీకరణ చేయాలి. యాంత్రీకరణ చేయకపోతే, రాష్ట్రంలోని రైతాంగం ఎంత శ్రమించినా, తినడానికి సరిపోదని నేను చెబుతున్నాను. ఎందుచేతనంటే, ఈ యాంత్రీకరణ చేయడంలో వరికోతకు ఎకరానికి ఇంత అనేది ఒక అమౌంట్ ఫిక్స్ చేయాలి. అది కూడా వ్యవసాయ మంత్రిగారు చేయాలి. ఈ యాంత్రీకరణ చేసే వ్యవహారంలో కూడా నిరుద్యోగులైన యువకులకు, సబ్సిడీ మీద యంత్రాలను ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈనాడు వరికి మద్దతు ధర రూ.930 ఉన్నప్పటికీ, దానిని మన హయాంలో సుమారు రూ.300 నుండి రూ.350 వరకూ పెంచినా కూడా, ఈనాడు రైతాంగానికి ఏవిధమైన మేలు జరగడం లేదు. దయచేసి యాంత్రీకరణ చేయాల్సిన అవసరం కొంతవరకు ఉందని ఈ సందర్భంగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులకు నా అప్పీల్ ఒక్కటే, రైతులు, రైతు కూలీలు ఈ ప్రభుత్వానికి రెండు కళ్లు అధ్యక్షా. ఏ కంటిని కూడా మేము పొడుచుకోవడానికి తయారుగా లేము. ఇద్దరి ఇంట్రస్ట్‌ని కూడా తప్పకుండా ప్రొటెక్ట్ చేస్తాము. ఏ ఒక్క వ్యవసాయ కూలీ కూడా, నాకు పనిలేదు. అని ఇతర

ప్రాంతాలకు మైగ్రేషన్ వెళ్లే పరిస్థితి లేకుండా చూస్తామని గౌరవ సభ్యులకు నేను మనవిచేస్తున్నాను. Many a time, మనం ఫిక్స్‌చేసిన రూ.80ల కంటే, ఈవెన్ వ్యవసాయంలో కూడా ఎక్కువ కూలి మన రైతు కూలీలకు లభిస్తుంది. అది మనం సంతోషించాలి. At the same time, అంత కూలిని ఇచ్చేటువంటి శక్తి మన రైతులకు లేకుండా పోతుంది. అందుకోసమే యాంత్రీకరణ అనేది చేసితీరాలి. ఇందాక గౌరవ సభ్యులు మనవిచేసినట్లు, వరికోత యంత్రాలకు గతంలో సబ్సిడీ ఉండేది కాదు. మొన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారితో ఒక కీలకమైన సమావేశంలో దాదాపు 250 యూనిట్స్ వెంటనే ఇచ్చేవిధంగా, అవికూడా నిరుద్యోగులైన యువకులు, రైతు గ్రూపులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల వారికి ఇస్తూ, ఒక్కొక్క యంత్రానికి రూ.8 లక్షలు సబ్సిడీ ఇవ్వాలని కూడా మేము నిర్ణయం తీసుకున్నాం. వరినాటు యంత్రాలకు కూడా పెద్దఎత్తున సబ్సిడీ ఇవ్వాలి. చెరుకు కోత మెషీన్లకు కూడా వాళ్ల ఇండ్రస్ట్రీలకి, షుగర్ ఫ్యాక్టరీల వాళ్లకు సబ్సిడీ ఇచ్చి, వాటిని కూడా ఇంట్రడ్యూస్ చేయాలి. At the same time, I am again assuring you. ఈ భారత దేశంలో NREGP చాలా బాగా ఇంప్లిమెంట్ చేయబడుతున్న రాష్ట్రం మన రాష్ట్రం. దానిని ఇంకా స్ట్రీమ్‌లైన్ చేస్తాం. ప్రతి రైతు కూలీని కూడా మేము ప్రొటెక్ట్ చేస్తాం.

## వేరుశెనగ రైతులకు నష్టపరిహారం

ప్రశ్న నెం. 30 (2298)
శ్రీ పల్లె రఘునాథరెడ్డి, శ్రీమతి మసాల పద్మజ, శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు;

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) అనంతపురం జిల్లాలోని వేరుశనగ రైతులకు వర్షాలు లేకపంట ఎండిపోయినందున 3,000 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందన్న విషయం వాస్తవమేనా?

ఆ) నష్ట పరిహారంగా ఎకరాకు రూ.3,000/-ల మొత్తాన్ని రైతులకు చెల్లించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఇ) అయితే, ఈ మొత్తాన్ని ఎప్పటిలోగా చెల్లిసారు?

ఈ) ధాన్యం, పొగాకు, ప్రత్తి రైతులు కనీస మద్దతు ధర పొందనందుకు వారికి నష్టాలు వాటిల్లుతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఉ) స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను అమలు పరచేందుకు ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్.రఘువీరారెడ్డి) :

అ) అవునండీ. పంట నష్టం అంచనాల పని జరుగుతున్నది.

ఆ) పంటనష్టం అధారంగా, వ్యవసాయ భీమా/ఉత్పాదకాల సబ్సిడీల ద్వారా రైతులకు నష్టపరిహారం చెల్లించడమవుతుంది.

ఇ) భారతీయ వ్యవసాయ భీమా కంపెనీ లిమిటెడ్ క్లెయింలను ఆమోదించి, క్లెయిం మొత్తాలను విడుదల చేసినప్పుడు, మొత్తాలను చెల్లించడమవుతుంది.

ఈ) లేదండీ.

ఉ) అవునండీ. వివిధ శాఖలకు చెందిన 85 సిఫార్సులు ఉన్నాయి. వాటిని కేంద్ర ప్రభుత్వ మంత్రిమండలి ఉపసంఘం పరిశీలిస్తున్నది. అయితే, వ్యవసాయానికి సంబంధించి చేసిన 18 సిఫార్సులు రాష్ట్రంలో అమలులో ఉన్నాయి.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (అనంతపూర్): అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయకపోవడం, విత్తనాలను సరఫరా చేసినా, సకాలంలో సరఫరాచేయకపోవడం, విత్తనాల కొరత, మందుల కొరత, ముప్వకుల వ్యాధి తదితర కారణాల వలన రాష్ట్ర వ్యాప్తంగా వేరుశనగ పంట వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ లోపాలు పునరావృతంకాకుండా, రైతులు నష్టపోకుండా ఉండడానికి, ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? ఈ ముప్వకుల వ్యాధి దాదాపు నాలుగైదు సంవత్సరాలుగా రైతులను బాగా ఇబ్బంది పెడుతున్నది. కాబట్టి, ఈ ముప్వకుల వ్యాధి మీద జరుగుతున్న పరిశోధన ఎంతవరకు వచ్చింది? ఏ దశలో ఉంది? కదిరిలో ఉన్న రీసర్చ్ స్టేషన్ను అప్‌గ్రేడ్ చేసే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉందా? వేరు శనగ పంట రాయలసీమలో అతి ప్రధానమైన పంట. కాబట్టి, వేరు శనగ కమిషనరేటును ఏర్పాటు చేసే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందా?

రెండవది, గౌరవ మంత్రిగారు కచ్చితంగా, స్పష్టంగా సమాధానం ఇవ్వలేదు. అనంతపురం జిల్లాలోనే 8 లక్షల 54 వేల హెక్టార్లలోని వేరు శనగ పంట దెబ్బతిన్నది. ఎకరాకు పంట ఈల్డ్ వచ్చి, 26 కేజీలు మాత్రమే వచ్చింది. సాధారణంగా, 202 కేజీలు రావాలి. లక్షల కొలది కోట్లాది రూపాయలు జలయజ్ఞం పేరుతో దుర్వినియోగం చేస్తున్నారు. మేము ఎకరాకు రూ.3 వేలు మాత్రమే అడుగుతున్నాము. మాది రైతు సంక్షేమ ప్రభుత్వం. రైతులే మా ఊపిరి అని చెప్పి, చాలా ఆర్భాటంగా చెప్పుకునే ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాను. మీరు రూ.3 వేలు ఎకరానికి ప్రీమియంతో సంబంధం లేకుండా ఇస్తారా? అదేవిధంగా, బ్యాంక్ లోన్స్ కూడా చాలా గొప్పగా పేపర్ మీద చూపిస్తున్నారు. అంతా బుక్ అడ్జెస్ట్‌మెంట్ తప్పా, తాజాగా నష్టపోయిన రైతులకు రూ.8 వేల చొప్పున ఇచ్చే అవకాశం ఏమైనా ఉందా?

2004, జూన్ 30వ తేదిన వ్యవసాయశాఖ మంత్రిగారైన శ్రీ ఎన్.రఘువీరారెడ్డిగారి నియోజక వర్గంలో ముఖ్యమంత్రిగారు పర్యటిస్తూ, పంటకు నష్ట పరిహారంగా రూ.70 కోట్లు ఇస్తున్నామని చెప్పడమే కాకుండా, మంత్రిగారు కూడా స్వయంగా రూ.60 కోట్లు వచ్చింది, కేవలం రూ.10 కోట్ల కొరకు వెయిట్ చేస్తున్నామన్నారు. ఒక్క పైసా గాని, ఒక బొట్టు గాని, ఒక తూటుబొట్టుకూడా ఇంతవరకూ ఇవ్వలేదు. ఇవ్వకపోవడానికి గల కారణమేమిటి? ఎప్పుడిస్తారు?

అదేవిధంగా, 2007-08, 2008-09 సంవత్సరంలో ఇన్సూరెన్స్ గాని, ఇన్‌పుట్ సబ్సిడీగాని, అతీలేదు గతీలేదు దాని యొక్క పరిస్థితి ఏమిటి? ఎప్పటిలోగా ఇస్తారు. స్వామినాధన్ కమిటీ సిఫార్సులు అమలు చేస్తామని చెప్పారు చాలా సంతోషం. కాని, వరి (సాధారణ) క్వింటాలకైతే రూ.660/- స్వామినాధన్ కమిటీ సిఫార్సు చేసింది రూ.990/-. అదేవిధంగా, ప్రత్తి రూ. 2,054/- స్వామినాధన్ కమిటీ రూ. 3,085/- సిఫార్సు చేసింది. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ మీరే అధికారంలో ఉన్నారు. మన ముఖ్యమంత్రిగారు కేంద్రంలో చక్రం తిప్పుతున్నారు. ఈ చిన్న పని చేయడంలో ఎందుకు ప్రభుత్వం ఇబ్బందిపడుతున్నదో చెప్పవలసినదిగా కోరుతున్నాను.

ఉ. 10.30

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి:- అధ్యక్షా, పెద్దలు రఘునాథరెడ్డి గారు నేరుగా నాకు టీచర్ కాకపోయినా కూడా నేను వారిని టీచర్‌గానే భావిస్తాను.

మిస్టర్ ఛైర్మన్:- రఘునాథరెడ్డిగారు తిప్పేస్వామి టీచరేమో.

శ్రీ జి. తిప్పేస్వామి (అసెంబ్లీ): అవును సార్, ఆయన మా టీచర్. టీచర్‌గా ఉన్నప్పుడు అబద్దాలు చెబుతుండేవారు. ఇప్పుడు సావాస దోషము వల్ల ప్రతి మాట అబద్ధం చెబుతున్నారు.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి:- తిప్పేస్వామి ఆ మాట మైకు తీసుకుని చెప్పు. రఘునాథరెడ్డి గారు అనేకమైనటువంటి అలిగేషన్స్ ప్రభుత్వం మీద చేసే ప్రయత్నం చేశారు. సరే అలిగేషన్స్ వేయడమా మీ ప్రయారిటీ లేకపోతే రైతాంగానికి ఉన్నటువంటి సమస్య మీ ప్రయారిటీ నాకు అర్థం కాలేదు. సరే అలిగేషన్స్ బయట తేల్చుకుందాం. Let me not waste the time of the House. సీడు గురించి ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా అయినా మీకు వ్యవసాయం గురించి తెలుసుననుకుంటాను. ఒకవేళ తెలియకపోతే I am helpless. సీడు చాలా మంచి సీడు ఇవ్వడం జరిగింది. మువ్వకుళ్లు గురించి చెప్పారు. మువ్వకుళ్లు అనేది అసలు మాకు తెలియదు. మువ్వకుళ్లు అనేది తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే ప్రారంభమైంది. గతంలో ఎప్పుడు కూడా మాకు తెలియదు.

మువ్వకుళ్లకు సంబంధించి ఎప్పుడు కూడా గ్రౌండ్‌నట్ క్రాప్ ఈ విధంగా ఫెయిల్ అవ్వడానికి కారణం ఏమిటి అనేది జాతీయ స్థాయిలో అధ్యయనం చేయించాము. వాళ్లు కూడా ఒక రిపోర్టు మరియు రికమండేషన్స్ ఇచ్చారు. దానికి సంబంధించి భవిష్యత్తులో వాటిని ఇంప్లిమెంటు చేయడం జరుగుతుంది. అదే విధంగా ప్రతిపక్షాలు అన్నారు మేము ఏమీ సహాయం చేయడం లేదని, అంతే కాకుండా ముఖ్యమంత్రిగారు మరియు నేను ఏవో హామీలు ఇచ్చామని అన్నారు. తెలుగు దేశం పార్టీ తొమ్మిది సంవత్సరాల హయాంలో ఏడు సంవత్సరాలు పంట ఫెయిల్ అయింది. వాళ్లు ఆనాడు రైతులకు ఇచ్చినటువంటి ఇన్సూరెన్సు డబ్బు తొమ్మిది సంవత్సరాలలో ఏడు సంవత్సరాలు పంట నష్టపోతే రూ.215 కోట్లు ఇచ్చారు. చాలా ఎక్కువ ఇచ్చారు అధ్యక్షా, Congratulations to them. మా ప్రభుత్వం అంత పెద్దగా రైతులను అభివృద్ధి పరచేవాళ్లం కాదు. గడచిన నాలుగు సంవత్సరాలలో రెండు సార్లు పంట ఫెయిల్ అయింది. మేము కేవలం రూ.517 కోట్లు మాత్రమే ఇప్పించాం.

(అంతరాయం)

అధ్యక్షా, తొమ్మిది సంవత్సరాలలో ఏడు సంవత్సరాలు నష్టపోతే పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రాకపోతే రూ.215 కోట్లు ఇప్పిస్తారు. ఈ రోజు మా ప్రభుత్వం గడచిన రెండు సంవత్సరాలలో నష్ట పోయిన దానికే రూ.517 కోట్లు ఇప్పించాం. ఇదేదో మా దగ్గర జాదూ లేదు అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రి గారు చేసిందల్లా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఇన్సూరెన్సును ఇంప్లిమెంటు చేయడమే అధ్యక్షా. నేను ఒక మాట చెబుతాను, even state level లో కూడా చూడండి, ఆనాటి తెలుగు దేశం ప్రభుత్వం వారి తొమ్మిది సంవత్సరాల పాలనలో ఏడు సంవత్సరాలు కరువులు, వరదలు వస్తే రూ.727 కోట్లు ఇన్సూరెన్సు ద్వారా రైతులకు డబ్బులు

ఇప్పించారు. మా ప్రభుత్వం ఈ నాలుగు సంవత్సరాలలోనే రూ.1,150 కోట్ల రూపాయలు ఇన్సూరెన్సు ద్వారా రైతాంగానికి నష్టపరిహారంగా ఇప్పించాం.

ఇటీవలనే శరద్ పవార్ గారు ఒక మాట అన్నారు. ఈ భారత దేశంలోనే గ్రామాన్ని ఒక యూనిట్‌గా ఇన్సూరెన్సు ఇంప్లిమెంటు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ మాత్రమే అని శరద్ పవార్ గారు అన్న మాట. క్లెయిమ్స్ సెటిల్ చేయడంలో కూడా Timely settle చేస్తున్నది it is only Andhra Pradesh; in none of the States. వాళ్ల కాంట్రిబ్యూషన్ 50% ఇవ్వాల్సింది ఇవ్వడం లేదు అధ్యక్షా. ఇన్సూరెన్సు ఉంటే ఇన్సూరెన్సు కంపెనీ ఇవ్వదు . 50% స్టేట్ గవర్నమెంటు ఇస్తే 50% భారత ప్రభుత్వం ఇస్తుంది అధ్యక్షా .

రెండవది పెద్దలు రఘునాథరెడ్డిగారు ఇన్‌పుట్ సబ్సిడీ గురించి చెబుతున్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ వాళ్ల హయాంలో హెక్టారుకు వాళ్లు ఇచ్చింది కేవలం రూ.1500/- మాత్రమే. ఈరోజు మేము హెక్టారుకు రూ.4,500/- ఇస్తున్నాం. The increase is 300%. మేము ఒక రూపాయి కూడా పెంచలేదు. ఈరోజు ఈ విషయాలన్నీ మానేసి వాళ్లు ఇచ్చింది ఎకరాకు కేవలం రూ.500/-, ఈ రోజు వారు రూ.3000/- అడుగుతున్నారు. నేను వారిని ఒకటే అడుగుతున్నాను, అది ఏమిటంటే మీరు రైతు శ్రేయస్సు కోరే రూ.3000/- అడుగుతున్నారా? మొన్న కూడా దురదృష్టవశాత్తూహెవీ మాయిశ్చర్ వల్ల పంట నష్టపోయింది. మేము బాగా కరువుతో నష్టపోయేవాళ్లం. మొన్నటి రోజు వర్షాలు బాగా ఎక్కువై నష్టపోయాము. Not only in Anantapur, but also in other Districts

అధ్యక్షా, దాదాపు 80%, 90% రైతులు ఇన్సూరెన్సు వాళ్ల గ్రామం యూనిట్‌గా వాళ్లు కవర్ అయినారు. మేమంటున్నాం అధ్యక్షా, రైతు రెండు వేల రూపాయలు నష్టపోతే రెండువేలు, నాలుగు వేల రూపాయలు నష్టపోతే నాలుగు వేలు, అయిదు వేల రూపాయలు నష్టపోతే అయిదు వేలు ఇప్పిస్తామంటున్నాం మరి మీకేమన్నా కడుపు మంటనా? మీకేమైనా ఇబ్బందా? గతంలో ఇప్పించామండి.

రఘునాథరెడ్డి గారు గతంలో రూ.500/- చిల్లర కోట్లు ఒక్క జిల్లాలోనే ఇప్పించినాం . ఎంత నష్టపోతే అంత ఇప్పించినాం. భారత ప్రభుత్వంలో Threshold and Indemnity అనేటటువంది దాని సవరణకు కూడా ఒప్పించాం. ఏ రైతు ఎంత నష్టపోతే అంత ఇప్పిస్తాం. మీరు రోజుకు ఒక మాట మాట్లాడతారు. What is your scientific calculation? What do you know about agriculture? Better speak less about agriculture.

రెండవది అధ్యక్షా, స్వామినాథన్ కమిషన్ రిపోర్టు గురించి వారు చెప్పారు. స్వామినాథన్ కమిషన్ ఇచ్చిన రిపోర్టులో వాళ్లు 85 రికమండేషన్స్ చేశారు. అది జాతీయ వ్యవసాయ విధానంగా తీసుకురావాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. అంతకు ముందు కేంద్రంలో ఉన్నటువంటి ఉప సంఘానికి వాళ్లు అప్పజెపారు. In the meanwhile, మన రాష్ట్ర పరిధిలో 18 అంశాలు వస్తాయి. ఆ 18 అంశాలు కూడా సిన్సియర్‌గా we have started implementing; it is only Andhra Pradesh. స్వామినాథన్ కమీషన్ రిపోర్టు ఇంప్లిమెంటు చేస్తున్నటువంటి మా పరిధిలోకి వచ్చేవి ఆంధ్ర రాష్ట్రం చేస్తుంది. మిగిలినవి కూడా భారత ప్రభుత్వం ఎప్పుడు వాళ్లు పాలసీ తీసుకువచ్చి అంగీకరిస్తే వాటిని కూడా ఆమోదిస్తాం అధ్యక్షా.

అంతే కాకుండా వారు MSP గురించి చెప్పినారు, మీరు MSP గురించి కూడా మాట్లాడితే ఎట్లా సార్? వాళ్ల హయాంలో తొమ్మిది సంవత్సరాల కాలంలో వాళ్లు పెంచింది కేవలం రూ.60/-. రూ.530/- నుంచి రూ.590/- మాత్రమే పెంచితే ఈరోజు మేము రూ.930/- ఇస్తున్నాం అధ్యక్షా. కాటన్‌కు రూ.3000/- ఇస్తున్నాం. తెలియకపోతే మీరు తెలుసుకోండి. అలాగే Tobacco కు దాదాపు రూ.3,200/- నుంచి రూ.3,400/- ఇంకా ఎక్కువ కూడా ఉండేటటువంటి పరిస్థితి ఉన్నది.

ఉ. 10.40

సో, నేనొక్కటే అధ్యక్షా చెప్పేది. ప్రభుత్వం వాళ్లు లేవనెత్తిందే కాక, not only Anantapur, through out the State, ఇన్సూరెన్స్ విషయంలో గాని, నష్టపోయినప్పుడు అది కవర్ కానటువంటి వారికి ఇన్‌పుట్ గాని, లేకపోతే యం.యస్.పి.లోగాని మేము రైతుల పరంగానే నిలబడ్డాం. రైతుల పరంగానే ప్రభుత్వం కార్యక్రమాలను చేస్తుందని నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

Q. No. 21 (2292)

MR. CHAIRMAN: Next Question No. 21 (2292) is postponed at the request of the member.

Q. No : 22 (2268) by Sarvasri Chukka Ramaiah, Dachuri Rami Reddy, K.S.Lakshmana Rao,

<u>సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు</u>

ప్రశ్న నెం.22 (2268)
సర్వశ్రీ శ్రీ చుక్కా రామయ్య, దాచూరి రామిరెడ్డి, కె.ఎస్.లక్షణరావు:

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్ల అభివృద్ధి కోసం కేటాయించిన, ఖర్చు చేసిన మొత్తమెంత;

ఆ) ఈ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు ఏమైనా మెరుగయ్యాయా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్):

అ) 2008-09 సంవత్సరానికి హాస్టళ్ల అభివృద్ధి కోసం కేటాయించిన మొత్తం రూ.368.25 కోట్లు. 2008, డిశంబరు వరకు ఖర్చు చేసిన మొత్తం రూ.175.80 కోట్లు.

ఆ) అవునండి.

ఇ) 1:10 విద్యార్థుల దామాషాలో క్రొత్త మరుగు దొడ్ల బ్లాకులు, స్నానాల గదుల నిర్మాణంతో పాటు నీటి సరఫరా, విద్యుత్తు మరమ్మత్తులు, ఫ్లోరింగ్ మరమ్మత్తులు, తలుపులు, కిటికీలు, మురుగునీటి పారుదల, పారిశుధ్యంలను సమకూర్చడానికి హాస్టల్ భవనాలలోని అవసరమైన మరమ్మత్తులను చేపట్టడానికి 2008-09 సంవత్సరంలో రూ.50 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది. అందువల్ల, హాస్టళ్లకు అవసరమైన అన్నీ సౌకర్యాలను సమకూర్చడమయింది.

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, ఈ కౌన్సిల్ సమావేశాల్లో నేను ఐదారు పర్యాయములు సంక్షేమ హాస్టళ్ల యొక్క పరిస్థితిని గూర్చి మీ దృష్టికి తీసుకువచ్చాను. అన్నింటికన్నా ప్రధానంగా హాస్టళ్లలో ఫర్నీచర్ గురించి చెబుతూ, ఫర్నీచర్ లేక విద్యార్థులను క్రింద నేలపై కూర్చోబెడుతున్నారు, దాని వల్ల విద్యార్థుల్లో ఇన్ఫీరియారిటి కాంప్లెక్స్ వస్తున్నది, ఫర్నీచర్ లేకున్నా పర్వాలేదు కానీ, కనీసం వారిని బెంచీలపైననైనా కూర్చోబెట్టాలని నేను సభలో కోరడం జరిగింది. ఆ విషయంలో గౌరవ అధ్యక్షుల వారు కూడా వచ్చే సమావేశాల వరకు వేచి చూస్తామని చెప్పడం జరిగింది. నేను ఇప్పటికి రెండు రోజుల నుండి వివిధ హాస్టళ్లను, స్కూళ్లను తిరిగి పర్యవేక్షించి వచ్చాను. బహుశ ఇప్పటి వరకు కూడా కాలేదు. కాబట్టి నేను మరొకసారి మీ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చేదేమిటంటే, ఫర్నీచర్ లేని హాస్టళ్లను, స్కూళ్లను గౌరవ మంత్రి గారికి నేను దగ్గర వుండి స్వయంగా చూపించగలననేది ఒకటి. నేను ప్రశ్నను ఇంకా పొడగించుకోదలచుకోలేదు. రెండవ విషయమేమిటంటే, మరుగుదొడ్ల విషయాన్ని గురించి ఒకసారి ఆలోచించండి. ఇప్పటి వరకు రాష్ట్రంలో 1553 హాస్టళ్లకు మరుగుదొడ్లు లేవు, స్నానాల గదులు లేవు, నేను ఏమి విద్యార్థులకు భూతల స్వర్గం చూపించమని అడగడం లేదు. హాస్టళ్లలో కనీస అవసరాలు, వసతులైన మరుగుదొడ్లు, స్నానాల గదుల నిర్మాణం గురించి అడుగుతున్నాను. కనీసం వాటిపైన నైనా శ్రద్ధ చూపించి, పూర్తి చేయమని కోరుతున్నాను. గతంలో తమరు ఎన్నో సార్లు వాగ్దానం చేయడం జరిగింది. మీరు శ్రద్ధ తీసుకుంటున్నారు. అసలు పనులు ఎందుకోసం జరగడంలేదో గౌరవ మంత్రి గారిని తెలియజేయవలసిందిగా మీ ద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్: సార్, ఇప్పుడే నేను చెప్పడం జరిగింది. రూ. 50.00 కోట్లు ఈ సంవత్సరం హాస్టళ్లలో మరమ్మత్తుల కోసం, క్రొత్తగా మరుగుదొడ్లు, స్నానాల గదులను నిర్మించుట కొరకు కేటాయించడం జరిగింది. పనులు కూడా దాదాపు పూర్తికావచ్చాయని, వారు చెప్పినవాటి విషయంలో నేను కాదనడం లేదు. ఇంకా పూర్తి కావలిసినవి కూడా వున్నాయి. చేయగల్గినవన్నీ చేయడం జరుగుతుంది. వాటిని దశల వారిగా చేస్తున్నాం. గత సంవత్సరంకన్నా ఈ సంవత్సరం చాలా వరకు కూడా హాస్టళ్లలో వసతులు కల్పించడం జరిగింది. చాలా వరకు వసతులను మెరుగుపర్చడం జరిగింది. అభివృద్ధి చేయడమనేది ఒక నిరంతర ప్రక్రియ. అది జరుగుతూ వుంటుంది. అభివృద్ధి విషయానికొస్తే గత రెండు,మూడు సంవత్సరాలతో పోల్చి చూస్తే ఇప్పుడు చాలా మెరుగైంది, అద్భుతంగా వుంది. గౌరవ సభ్యుల యొక్క ఆవేదనతో నేను ఏకీభవిస్తున్నాను. కొన్ని హాస్టళ్లలో కనీస అవసరాలైన ఫర్నీచర్, బెంచీలు, మరుగుదొడ్లు, స్నానాల గదులను నిర్మించుటకు చర్యలు చేపట్టాల్సి వుంది. వాటి విషయంలో తప్పకుండా చర్యలు త్వరలో చేపట్టడం జరుగుతుందని నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు టీచర్ యం.ఎల్.సి.లను ముగ్గురు, నలుగురిని వెంటబెట్టుకుని కొన్ని హాస్టళ్లను పర్యవేక్షించి, సమస్యలను తెలుసుకున్నట్లైతే బాగుంటుందని నేను మీ ద్వారా

వారిని కోరుతున్నాను. హాస్టళ్లలో మరుగుదొడ్లు వున్నప్పటికి, నీటి వసతి లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులను, పరిస్థితులను విద్యార్థులు ఎదుర్కొంటున్నారని నేను మీ ద్వారా వారి దృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : గత సమావేశాల్లో మీరు చెప్పిన విషయాలను మంత్రి గారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. అందుకు వారు స్పందించి సభ్యులను వెంటబెట్టుకుని హాస్టళ్లను తనిఖీ చేసి సమస్యలపై చర్యలు చేపడతామని వారు గత సమావేశాల్లో చెప్పడం కూడా జరిగింది. కానీ, సమావేశాలనంతరం ఆ విషయంలో మరల మీ నుంచి సరైన స్పందన రాలేదు. అందువలననే ఆ సమస్యలు పరిష్కారం కాలేదు.

శ్రీ బి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, అప్పుడు గౌరవ మంత్రి గారు చర్యలు చేపడతామని చెప్పారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, మంత్రి గారు వారి సమాధానంలో, మొదటి ప్రశ్నకు సమాధానంగా 2008-09 సంవత్సరానికి హాస్టళ్ల అభివృద్ధి కోసం కేటాయించిన మొత్తం రూ. 368.25 కోట్లు, డిశంబరు, 2008 వరకు ఖర్చు చేసిన మొత్తం రూ. 175.80 కోట్లు అని చెప్పారు. అంటే మొదలు, హాస్టల్ సంక్షేమానికి సంబంధించిన విషయం. చాలా సందర్భాల్లో వాటిని చర్చల్లో ప్రస్తావించడం జరుగుతోంది. వాటి చర్యల నిమిత్తం గౌరవ మంత్రి గారు స్పందించడం జరుగుతోంది కూడ. మరి 2008-09 సంవత్సరానికి హాస్టళ్ల అభివృద్ధికోసం కేటాయించిన మొత్తం రూ. 368.25 కోట్లకు గానూ డిశంబర్, 2008 వరకు అందులో సగం రూ. 175.80 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టడానికి గల కారణం, కేటాయించిన మొత్తంలో సగం మొత్తాన్ని ఖర్చు పెట్టకపోవడానికి గల కారణం ఏమిటి? ఎందువల్ల ఖర్చు పెట్టలేదు? అంటే హాస్టళ్లపైన అవగాహన లేకనా? సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధిలేకనా ? ఎందుకు ఖర్చు పెట్టలేదో, కారణాలను తెలియజేయవలసిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. మరో తొంభై రోజులుంటే, ఎన్నికలైన తరువాత ప్రభుత్వం ఇంటిబాట పట్టే రోజులు వస్తున్నాయి. ఎప్పటి లోగా హాస్టళ్లలో వసతులు కల్పిస్తారో తెలియజేయాల్సి వుంది.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, సాంఘిక సంక్షేమ హాస్టళ్ల విషయంలో వసతుల కల్పన గురించి మరియు అనేక విషయాలను గతంలో కూడ ఎన్నో పర్యాయాలు గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చినాం. కానీ, అవి పరిష్కారం కావడం లేదు, మెరుగుదల కనిపించడం లేదు. హాస్టళ్లలో జరుగుతున్న నిర్మాణాల విషయంలో కాంట్రాక్టర్లు నాసిరకంగా మెటీరియల్ మరియు పనులు చేపట్టడం వల్ల, హాస్టళ్లలో నెల రోజులకు మించి వేసిన లైట్లు వుండడం లేదు, ఫ్యాన్లు వుండడం లేదు మరియు ఫర్నీచర్ వుండడం లేదు. అట్లాగాకుండా, ఆ ఫర్నీచర్‌గాని, లైట్లు గానీ, ఫ్యాన్ల విషయంలో గానీ స్పష్టంగా మంచి కాంట్రాక్టరుకు పనులను అప్పగించి, ఒక దీర్ఘకాలంగా, మన్నిక గల పనులను చేపట్టుటకు తగిన చర్యలను ప్రభుత్వం ఏమైనా తీసుకుంటుందా? అంతే గాకుండా ఈ బడ్జెట్‌లో కూడ ప్రభుత్వం సాంఘీక సంక్షేమ హాస్టళ్లకు కేటాయించే నిధులు ఏమైతే వున్నాయో, అవి మార్చి నెల వరకు రాకపోవడం మూలాన విద్యార్థులకు సరైన సదుపాయాలు కల్పించడం లేదు. తీరా, మార్చి నెలలో ఒక వేళ నిధులు వచ్చినట్లైతే, ఆ నిధులు మాత్రం ఖర్చు కావడం లేదని ప్రభుత్వం చెబుతున్నది. కాబట్టి, బడ్జెట్ అలకేషన్ యొక్క విధానం ఏదైతే వున్నదో, దాన్ని స్పష్టంగా ప్రతి నెల అవి విద్యార్థులకు చేరే విధంగా, నిధులు ఖర్చు అయ్యే విధంగా ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపడుతోందా? తెలియజేయవలసిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్ : సార్, రూ. 175.80 కోట్లు రిలీజెస్. ఇంకా, ఎక్స్‌పెండీచర్ అయితే more than Rs. 175.00 Crores. రిలీజెస్ అయిన మొత్తాన్ని మాత్రమే నేను సమాధానంలో చెప్పడం జరిగింది. ఎక్స్‌పెండీచర్ విషయానికొస్తే, for two quarters 50% of the funds were already been spent and the remaining funds will be spent by March, 2009. నేను రిలీజెస్ వరకు మాత్రమే చెప్పాను. రెండు క్వార్టర్లకు గానూ 50% నిధులను ఖర్చు పెట్టడం జరిగింది. మిగిలిన మొత్తాన్ని ఇంకా విడుదల చేయాల్సి వుంది. ఎక్స్‌పెండీచర్ విషయంలో చేయాల్సింది అంతా ప్రభుత్వం చేస్తూ వుంది. ఎక్కడా ఆపడం లేదు. ఈ క్వార్టర్‌కు కూడా నిధులు విడుదల అవుతాయి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : నిధుల కేటాయింపులో ఖర్చు అయిన మొత్తం ఎంత ?

SRI PILLI SUBSAH CHANDRA BOSE: For two quarters, అలకేషన్ అయిన మొత్తంలో 50% నిధులు పూర్తయినాయి. ఖర్చు అనేది on going process. జరుగుతూ వుంటుంది. ఇప్పటికే 50% నిధులు విడుదలైనాయి. ఇంకా 50% నిధులు విడుదల కాబోతున్నాయి. ఈ నెలలో ఒక క్వార్టరు విడుదల కాబోతున్నాయి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : సార్, సంవత్సరం కూడా పూర్తి కాబోతోంది. ఎప్పుడు నిధులు విడుదల చేస్తారు, వాటిని ఎప్పుడు ఖర్చు పెడతారు?

శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్: సార్, మేము ఎక్కడ వాటిని ఆపడం లేదు. అన్ని పనులు జరుగుతున్నాయి. హాస్టళ్లలో విద్యార్థులకు భోజనం పెడుతున్నాం, బట్టలు ఇస్తున్నాం, ఏ విషయంలో ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నాం. ఎక్కడైనా విద్యార్థులకు భోజనం పెట్టకుండా ఆపిన సందర్భాలు వుంటే చెప్పండి. వాటిని మా దృష్టికి తీసుకురండి.

మిస్టర్ ఛైర్మన్ : నిధులు వృథాకాకుండా ఖర్చు పెడుతున్నారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు: మొత్తం ఖర్చుపెట్టకుంటే, నిధులు వృథా కూడా కావు కదా సార్. ప్రాజెక్టుల విషయంలో బాగా నిధులు ఖర్చుపెడుతున్నారు. సాంఘీక సంక్షేమ హాస్టళ్ల విషయంలో మాత్రం అన్యాయం జరుగుతోంది. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోంది.

శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్: సార్, ప్రభుత్వం విద్యార్థులతో చెలగాటమాడడం లేదు. ఎక్కడైనా విద్యార్థులకు భోజనం పెట్టలేదేమో చెప్పమనండి. ఇది on going process. గత ప్రభుత్వాలతో పోల్చి చూసుకుంటే సాంఘీక సంక్షేమ హాస్టళ్లకు చాలా పెద్ద మొత్తంలో నిధులను కేటాయించడం జరిగింది. ఇంకా ఎక్కడైనా లోపాలుంటే చెప్పండి. మేము మీతో పాటు వస్తాం. విద్యార్థులకు ఫలానా చోట భోజనం పెట్టడం లేదు, బట్టలు ఇవ్వడం లేదని చెప్పండి. వారికి అన్ని సమకూర్చడం జరుగుతోంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : సార్, హాస్టళ్లలో సమస్యలు లేవా ? పోని వాటిని మీరే చెప్పండి ?

శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్ : సమస్య ఎక్కడుందో చెప్పండి. నిధులు విడుదల అవుతాయి. పనులు చేపట్టడం జరుగుతుంది. ప్రస్తుతం ఎక్కడా పెద్ద సమస్యలు వున్నట్టు ప్రభుత్వం దృష్టికి రాలేదు. ఎక్కడైనా చిన్న, చిన్న సమస్యలు వస్తాయి, వుంటాయి. నేను కాదనడం లేదు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ. ఒకేసారి అన్ని సమస్యలు తీరిపోవు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : సార్, నేను గతంలో మీకు ఒక మెమోరాండం ఇచ్చాను. ఏమిటంటే మా నల్లగొండ జిల్లా లోని రామన్నపేటలో వున్న బాలికల హాస్టల్, యస్.సి. హాస్టల్ శిథిలావస్థలో వున్నాయి. ఎప్పుడు కూలిపోతాయో అర్థం కానటువంటి పరిస్థితి. చర్యల నిమిత్తం నేను గతంలో మెమోరండం ఇచ్చాను. ఇంతవరకు పరిష్కారం కాలేదు.

శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్ : సార్, పూర్తిగా శిథిలావస్థలో వున్నటువంటి వాటి స్థానంలో క్రొత్త భవనాలను నిర్మిస్తాం. రినోవేషన్ చేయాల్సిన భవనాలకు మరమ్మత్తులు చేస్తున్నాం.

శ్రీ చేరుపల్లి సీతారాములు : కేటాయించిన నిదులల్లో, విడుదల అయిన వాటినే ఖర్చు పెట్టడం లేదు.

శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్ : అన్నింటిని ఖర్చు పెట్టాం సార్.

శ్రీ బి.మోహన్ రెడ్డి : సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మరుగుదొడ్లు, స్నానాల గదులు వున్నా, నీటి వసతి లేని కారణాన అవి శుభ్రంగా లేక, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్ : సార్, మేము సంక్షేమ బాటలో, provision of water supply, repair to existing toilet blocks, repair to drainage and sanitation system, electrical repairs, leakage of the building, essential repairs to the doors and windows, repairs to flooring, white washing and painting etc., అన్నింటిని కూడా చేయడం జరుగుతోంది.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఈ సందర్భంగా మేము వారిని ఒకటే కోరుతున్నాం. ఏమిటంటే నిధులను క్వార్టర్లీ విడుదల చేయడం వల్ల అందులో ఎన్నో అవకతవకలు జరుగుతూ, విద్యార్థులకు కావల్సిన రీతిలో ఖర్చుపెట్టకుండా వారి కడుపుకొట్టే పరిస్థితి వున్నది. ఇంతకు ముందు మంత్రి గారు అన్నట్టుగా క్వార్టర్లీ నిధులు విడుదల చేయడం వల్ల మార్చి నెల లాస్టుకు వచ్చే సరికి బిల్లులు పెట్టి, మొత్తం ఖర్చు అయినట్టుగా లెక్కలు చూపడమే కానీ, వాస్తవంగా అక్కడ విద్యార్థులకు తగిన న్యాయం జరగడం లేదు.

ఉ. 10.50

కాబట్టి బడ్జెట్ అలోకేషన్ స్పష్టంగా జరిగేటట్టుగా ఏమన్నా చర్యలు తీసుకుంటున్నారా అని మంత్రిగారిని కోరుతున్నాం.

శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్ :- ఎక్స్‌పెండిచర్‌లో అవసరమైనటువంటిది ఏదీ ఆపడం లేదు. రిలీజెస్ అన్నవి ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారికి వస్తూ ఉంటే ఇస్తారు. పిల్లలకి భోజనాలు పెట్టకుండా ఫలానా చోట బ్లాక్ చేసి

పెట్టామని చెప్పండి. రిలీజెస్ అనేది క్రొత్త సాంప్రదాయం కాదు. స్పెసిఫిక్ అలెగేషన్ ఇమ్మనండి. ఖచ్చితంగా ఎంక్వైరీ చేస్తాం.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి :– పిల్లలకి సరైనటువంటి సౌకర్యాలు కల్పించడం లేదు. పిల్లలకి కాస్మొటిక్ ఛార్జెస్ ఏవైతే ఉన్నాయో....

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ :– వాళ్లు లిస్ట్ ఆఫ్ ది స్కూల్స్ అడుగుతున్నారు.

శ్రీ చుక్కా రామయ్య :– అధ్యక్షా, డ్రైనేజి గొట్టాలు పగిలిపోయినాయి, మంచినీళ్ళ పైపులు లీకేజ్ అవుతున్నాయి. పిల్లల ఆరోగ్యం దెబ్బతింటున్నది. అసలు మీరు గొట్టాలు వేయడం కాదు, ఉన్న మరుగుదొడ్డి యొక్క గొట్టాలు బాగుచేయించండి. మీరు కావాలంటే నేను వస్తాను. ఎక్కడెక్కడ బాగు చేయించాలో చూపిస్తాను. పిల్లల ఆరోగ్యం రోజు రోజుకి దిగజారిపోతున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్ :– అధ్యక్షా, సంక్షేమ బాటలో ఎసెన్షియల్ వర్క్స్ 1559 ఉన్నాయని ఐడెంటిఫై చేయడం, దాంట్లో 976 పనులు పూర్తి అయినాయి. 576 పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. సంక్షేమ బాటలో ప్రజాప్రతినిధులందరూ కలిసి వారందరూ ఏమేమి వర్క్స్ ఐడెంటిఫై చేశారో అవన్నీ టోటల్‌గా 1559 పనులు ఉన్నాయి. మేమేమీ ఆపలేదు.

శ్రీ చుక్కా రామయ్య :– అధ్యక్షా, మీరు వాస్తవాలని చూసి చెప్పండని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి :– అధ్యక్షా, ఆరు నెలల పర్యవేక్షణ కొరకు ఎం.ఎల్.సి.లతో ఎప్పుడు చర్చలు ఏర్పాటు చేస్తారో చెప్పండి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ :– ఒక మీటింగ్ పెట్టండి.

శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్ :– అధ్యక్షా, ఇంతకు ముందు మీటింగులు పెట్టాం. ఆరోజు అందరూ వచ్చారు. డిస్కస్ చేశాం. రెండు మూడుసార్లు మీటింగ్స్ అయినాయండి. ఇప్పుడు మీటింగ్ పెట్టవలసిన అవసరం లేదండి. పెద్దలందరూ వచ్చారు. డిస్కస్ చేశాం. కొన్ని వర్క్స్ జరిగినాయి, మరి కొన్ని జరుగుతున్నాయి.

## ఇ.బి.సి. విద్యార్థులకు ఉపకారవేతనాలు

ప్రశ్న నెం. 23 (2332)
సర్వశ్రీ గిడుగు రుద్రరాజు, కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్;

గౌరవనీయులైన న్యాయ, కోర్టులు, ఉన్నత విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను సమకూరుస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఈ పథకం క్రింద ఎంతమంది విద్యార్థులను గుర్తించడమయింది, ఈ పథకానికి కేటాయించిన మొత్తం ఎంత?

(ఇ) గుర్తించిన అర్హులైన విద్యార్థులు ఎంతమంది? వారిలో ఎంతమందికి స్కాలర్ షిప్‌లను సమకూర్చారు? తూర్పుగోదావరి జిల్లాలో ప్రస్తుత సంవత్సరంలో మంజూరైన మొత్తం ఎంత?

ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ రెడ్డివారి చెంగారెడ్డి).

(అ) అవునండి.

(ఆ) 2008-09 విద్యా సంవత్సరంలో సుమారు 2.10 లక్షల దరఖాస్తులు అందాయి. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ను పంపిణీ చేయడంకోసం 2008-09 సంవత్సరానికి బడ్జెటులో రూ. 30.00 కోట్లను కేటాయించడమయింది.

(ఇ) తూర్పుగోదావరి జిల్లాలో విద్యార్థుల నుండి 13,315 దరఖాస్తులు అందాయి. మంజూరు కోసం అర్హులయ్యే విద్యార్థుల దరఖాస్తులను పరిశీలించిన తరువాత, స్కాలర్‌షిప్ మొత్తాన్ని మంజూరు చేయడమవుతుంది.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లీ): అధ్యక్షా, వెనకబడిన తరగతుల విద్యార్థులతోపాటు సమానంగా, ఎవరైతే సమాజంలో ఆర్థికంగా పూర్తిగా వెనుకబడినటువంటి అగ్రవర్ణాలకు చెందిన విద్యార్థులున్నారో వారికి కూడా ఈ ప్రభుత్వం ఉపకారవేతనాలు అందచేయాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని మేమందరము అభినందిస్తున్నాము. ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లాలో అగ్రవర్ణాలకు చెందిన ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులందరికీ ఉపకారవేతనాలు ఇస్తామన్న మాట వాస్తవమే. ఆ మేరకు వారు ఏ ఏ కులాలలకు చెందినవారో తెలుసుకోవడం కోసం, వారు ఆ మేరకు స్థానికంగా ఉన్నటువంటి తహశీల్దారుల దగ్గరనుంచి సర్టిఫికేట్లు కూడా పొందారు. అయితే ఉపకారవేతనాలు పొందలేదన్నమాట ఒకటి. రెండవది ఉత్తరాంధ్ర జిల్లాలోను, తెలంగాణ జిల్లాలలోను కాపు విద్యార్థులు వెనకబడిన తరగతులకు చెందినవారిగా ఉన్నప్పటికీ కూడా కోస్తా జిల్లాలో, రాయలసీమ జిల్లాలో ఉన్నటువంటి కాపులు అగ్రవర్ణాలుగానే ఉన్నారు. ఆ ప్రకారం చూసుకున్నప్పుడు ఈ మధ్యకాలంలో ప్రభుత్వం కాపు విద్యార్థులకు కూడా చాలా పెద్దఎత్తున ఉపకారవేతనాలు అందచేస్తున్న సందర్భంలో ఆ సంఖ్య ఎంత? ఎప్పటినుంచి ఉపకార వేతనాలు అందచేస్తారు అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ రెడ్డివారి చెంగారెడ్డి :- అధ్యక్షా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి వారి అప్లికేషన్ ఫిబ్రవరి 2 వ తారీఖు వరకు వచ్చినవన్నీ కంప్లీట్ చేయడం జరిగింది. అన్నీ ప్రాసెస్‌లో ఉన్నాయి. ఆర్థికంగా వెనుకబడినవారికి వచ్చిన అప్లికేషన్లన్నీ పరిశీలన చేసి, వారికి ఇవ్వడం జరిగింది. ఈస్ట్ గోదావరికి సంబంధించి గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో 13 కమ్యూనిటీస్‌కి ఉపకారవేతనాలు 3,315 వరకు వచ్చాయి. వీటిని కూడా పరిశీలన చేసి, త్వరగా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాం. 19th January is the last date for submission of applications, ఫిబ్రవరి 2 వరకు కంప్లీట్ చేస్తాము.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు): అధ్యక్షా, ఆర్థికంగా వెనకబడిన వర్గాల వారికి ప్రభుత్వం దూరదృష్టితో రిజర్వేషన్ కల్పించే అవకాశం ఏమన్నా చేస్తున్నదా, భవిష్యత్తులో చేసే ఉద్దేశ్యం ఏమన్నా ఉన్నదా? అని తమరి ద్వారా అడుగుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి :- అధ్యక్షా, ఈ ఈబీసి నిర్ణయం కొలమానం ఏమిటి? ఆర్థికంగా వెనుకబడిన కులాలు అని దేనిని బట్టి నిర్ణయిస్తారు? ఒక్కొక్క స్టూడెంట్‌కు ఇస్తున్నటువంటి స్కాలర్‌షిప్ విలువ ఎంతో తెలిపితే బాగుంటుంది.

శ్రీ రెడ్డివారి చెంగారెడ్డి :- అధ్యక్షా, లక్ష రూపాయల లోపుగా ఉండేవారందరికీ కూడా ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారిగా గుర్తించడమయింది. రిజర్వేషన్లు కల్పించాలన్న దానిమీద ఆలోచన లేదు. ప్రభుత్వం పరిశీలన చేయడం జరుగుతుంది.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం): అధ్యక్షా, ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుల విషయం మీద మీటింగ్ పెడతామని హామీ ఇచ్చారు. నేటి వరకు అమలు జరగలేదు. ఈ వారం రోజుల లోపల మీటింగ్ ఏర్పాటు చేసి, అధ్యాపకుల సమస్యలని ఆ మీటింగ్‌లో చర్చించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ రెడ్డివారి చెంగారెడ్డి :- అధ్యక్షా, ఈ ప్రశ్న ఎకనమికల్లీ బాక్‌వర్డ్‌కి సంబంధించింది. వేరే ప్రశ్న వేయమనండి. దానికి సమాధానం చెపుతాం.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి (వరంగల్): అధ్యక్షా, బలహీనవర్గాలకు, ఇప్పుడు ఇంజనీరింగ్ చదివే ప్రొఫెషనల్ కోర్సు చదివే విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజు చెల్లిస్తున్నది. అదే పద్ధతిలో ఎకనమికల్లీ బాక్‌వర్డ్ వారికి కూడా చెల్లించే ఆలోచన ఏమన్నా ప్రభుత్వానికి ఉన్నదా? ఉంటే...

(అంతరాయం)

శ్రీ రెడ్డివారి చెంగారెడ్డి :- అధ్యక్షా, ఈ స్కాలర్‌షిప్‌లు ఇంతకు ముందు బి.సి.లకు, ఎస్.సి.లకు, ఎస్.టి.లకు, మైనారిటీలకు కూడా ఇవ్వడం జరిగింది. తరువాత ఎకనమికల్లీ బాక్‌వర్డ్ వారికి కూడా ఇవ్వడం జరుగుతుంది.

ఉ. 11.00

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి : నేను స్కాలర్‌షిప్పు గురించి అడగటం లేదు. ఫీజు రీయింబర్సు మెంటు చేసే ఆలోచన వుందా?

**SALARIES TO CONTRACT LABOUR IN MUNCIPAL CORPORATIONS**

Q.No. 24 (2277)

MR. CHAIRMAN : Question No.24 is postponed at the request of the Member. Question No.25 has already been answered. Now, Question No.26.

**రాజీవ్ రహదారిని వెడల్పు చేయుట**

ప్రశ్న నెం. 26 (2287)

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి:

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ. రాజీవ్ రహదారిని నాలుగు లేన్ల రోడ్డుగా వెడల్పు చేయడం జరుగుతున్నదా;

ఆ. సదరు రోడ్డు వెడల్పు కోసం అంచనాలను తయారు చేయడం జరిగిందా;

ఇ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేసిన నిధుల పరిమాణం ఎంత; ఆ రోడ్డు పనులను ఎప్ప టిలోగా పూర్తి చేయడమవుతుంది;

ఈ. ప్రస్తుత రాజీవ్ రహదారిలో గల మలుపుల సంఖ్య ఎంత;

ఉ. 4 లేన్ల రోడ్డును వేస్తూ, మలుపులను తగ్గించేందుకు తీసుకొంటున్న చర్యలు ఏమిటి?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ టి. జీవన్ రెడ్డి):

అ. అవునండీ. రాజీవ్ రహదారి (హైదరాబాదు – కరీంనగర్ – రామగుండం రోడ్డు) ను నాలుగు లేన్ రోడ్డుగా అభివృద్ధి పరిచే ప్రతిపాదన వుంది.

ఆ. అవునండీ. 28,200 కి.మీ. నుండి 235.058 కి.మీ వరకు అంటే; అవుటర్ రింగ్ రోడ్డు నుండి రామగుండం వరకు రాజీవ్ రహదారి నాలుగు లేన్ల రోడ్డు కోసం సవివర సాధ్యాసాధ్యతా నివేదికను తయారు చేయడమయింది.

ఇ. నిర్మాణం, నిర్వహణ, బదిలీ (బిఓటి) ప్రాతిపదికన ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యం క్రింద పనిని చేపట్టాలని ప్రతిపాదించడమయింది. ఈ ప్రాజెక్టు వ్యయాన్ని రూ.1358.19 కోట్లుగా ప్రతిపాదించడమ యింది. మొత్తం ప్రాజెక్టు వ్యయంలో గరిష్టంగా 20 శాతం వరకు వయబిలిటీ గ్యాప్ ఫండ్‌ను సమకూర్చవల

సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడమయింది. కనీసం 80 శాతాన్ని గుత్తా పట్టాదారు భరించడం జరుగుతుంది. ప్రణాళిక సంఘం మార్గదర్శక సూత్రాల ప్రకారం ప్రీ క్వాలిఫికేషన్ టెండర్ ప్రాసెస్‌ను పూర్తి చేయడమయింది. పాల్గొనిన 19 మంది బిడ్డర్సులో 10 మంది బిడ్డర్లు అర్హత పొందారు. 02-02-2009 తేదీన ఢిల్లీలో జరిగిన సాధికారిత సంస్థల సమావేశంలో ఆర్థిక బిడ్లను కోరడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించింది. ఈ ప్రాజెక్టు 2012 ఏప్రిల్ నాటికి పూర్తి కాగలదని ఆశించడమయింది.

ఈ. రాజీవ్ రహదారిపై 257 సమతల మలుపులు వున్నాయి. ఇందులో 140 మలుపులు నాసిరకంగా వున్నాయని కనుగొనడమయింది.

ఉ. నాలుగు లేన్ల రోడ్డును వేసే సమయంలో ఐఆర్‌సి స్పెసిఫికేషన్ల ప్రకారం సక్రమ సైట్ డిస్టెన్స్, ఇతర జియోమెట్రిక్ మెరుగుదలలను సమకూర్చుతూ 140 నాసిరకం మలుపులను మెరుగుపరచాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి : అధ్యక్షా, రాజీవ్ రహదారి హైదరాబాదు నుంచి రామగుండం వరకు విస్తరించింది. ప్రత్యేకంగా మా పిడబ్ల్యుడి శాఖా మంత్రి జీవన్‌రెడ్డి గారు కరీంనగరు జిల్లాకు చెందిన వారు కాబట్టి 4 లేన్ రోడ్డుగా మార్చడానికి ప్రతిపాదించిన విషయం ప్రస్తావించడం జరిగింది. మేము కోరేది, వారు మంత్రిగా వుండగానే ఆ బిడ్ల ప్రక్రియ పూర్తయ్యే అవకాశం వుందా? అంటే ఈ ప్రభుత్వంలోనే కాదు తర్వాత వచ్చే ప్రభుత్వంలో కూడా వారు మంత్రిగా వుండాలని మేము కోరేది. ఈ ప్రక్రియ ఎంత త్వరగా జరుగుతుంది అని అడుగుతున్నాం .

రెండవది, మలుపుల గురించి. ఆ రోడ్డు మీద ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. అటువంటి ప్రమాదాలు జరిగే మలుపులు 140 వరకూ వున్నాయని వారే చెప్పడం జరిగింది. ఈ 4 లేన్ వేసేటప్పుడైనా స్వయంగా మంత్రి గారే మాట్లాడి, వాటిని సరిచేసి, స్ట్రెయిట్ చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. సీతారాములు: అధ్యక్షా, సుధాకర రెడ్డి గారు చెప్పినట్లు రోడ్లున్నాయి. ముఖ్యంగా విజయవాడ - హైదరాబాదు రోడ్డు చాలా అన్యాయంగా వుంది. మంత్రి గారికి ఈ విషయం తెలుసు. ఈ రోడ్డుకు సంబంధించిన పరిస్థితి ఏమిటి?

శ్రీ డి. రాజేశ్వర రావు (నామినేటెడ్): అధ్యక్షా, కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ 4 లేన్ నేషనల్ హైవేలో దానిలో భాగంగా కామారెడ్డి నుంచి ఆర్మూరు వరకూ టెండర్సు బిడ్డింగ్ కాలేదు. రెండు వర్షాలు పడ్డాయి. రోడ్లు గుంతలు పడి, చాలా కష్టంగా వుంది. వెహికిల్సు యాక్సిడెంట్సు అవుతున్నాయి. సంబంధిత విషయం కాకపోయినా, సబ్జెక్టు వచ్చింది కాబట్టి మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. ప్యాచెస్ చేయమని అడుగుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క, (ఖమ్మం): రాజీవ్ రహదారి రోడ్డు ఎక్స్‌పాన్షన్ తీసుకున్నందుకు ప్రభుత్వాన్ని, మంత్రి గారిని అభినందిస్తున్నాను. ప్రధానమైన సమస్య ఏమిటంటే, మేము ఖమ్మం పోవాలంటే, విజయవాడ మీదనే పోవాలి. మేము వెళ్లినపుడు ప్రతిసారీ ప్రయాణంలో 4 లేక 5 యాక్సిడెంట్సు చూస్తున్నాము. పోయిరా

వాలంటే చాలా భయంగా వుంది. ఆ రోడ్డు వైడెనింగ్ ఎంత త్వరగా చేపడితే అంత మంచిది. రోజూ రక్తపాతం చూడాల్సిన పరిస్థితి వుంది. మరొకసారి మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రిక్వెస్టు ఉన్న మూడు ఆర్‌వోబిలను ఒకేసారి శాంక్షను చేసి, భూమి పూజ చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. కమలాకర రావు : రాజీవ్ రహదారిలో రైల్వే లైన్లున్నాయి అధ్యక్షా. కొత్త లైన్సు రాబోతున్నాయి. రోడ్లు, లైన్లు ఎక్కడైనా కలిసినపుడు రైల్వే వారితో మొదటే జాగ్రత్తగా పర్మిషను తీసుకునే ప్రక్రియ జరుగుతుందా? ఒకవేళ మనమే రోడ్సు వేసుకునేటప్పుడు మొదటే వారి నుంచి పర్మిషన్ తీసుకోవడం మంచిది. ఆ ప్రయత్నం జరుగుతుందా?

శ్రీ కనుకుల జనార్ధన రెడ్డి (నామినేటెడ్): అధ్యక్షా, ఈ రోజు రాజీవ్ రహదారి, విజయవాడ రహదారి మంచిగా చేస్తామని అంటున్నారు. 5-6 సంవత్సరాల నుంచి బోయిన్‌పల్లి – మేడ్చెల్ రహదారి పరిస్థితి అట్లాసే వుంది. గత ప్రభుత్వంలో దొంగ బిల్లులు పెట్టిన కాంట్రాక్టరు వుంటే, అతడిని తొలగించడం జరిగింది. ఇప్పటి వరకూ ఆ రోడ్డుకు మరమ్మతులు లేవు. ఆ రోడ్డును ఇప్పటికైనా త్వరగా కంప్లీట్ చేస్తారా?

శ్రీ బి. మోహనరెడ్డి : వర్షాలు పడ్డాక ప్రతిసారీ రోడ్లు బాగు చేయడానికి నిధులు ప్రభుత్వం సమకూరుస్తుంది. కాని ఈ సారి ఎన్నికల ముందు రోడ్లు చెడిపోతే వాటిని బాగు చేయడానికి నిధులు రాలేదా? ఎందుకు చేయడం లేదు? ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మరి జీవన్‌రెడ్డి గారు సమర్ధులైన మంత్రి. ఎందుకు చేయలేకపోతున్నారు? రోడ్సు బాగు చేస్తే ఎన్నికలలో ప్రభుత్వానికి కూడా మంచి జరుగుతుందని మనవి చేస్తున్నాను. సిటీలో కూడా రోడ్లు అధ్వాన్నంగా వున్నాయి. ముఖ్యంగా నారాయణగూడాలో రోడ్లు బాగా లేవు.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు సుధాకర రెడ్డి గారు రాజీవ్ రహదారి వెడల్పు ఎప్పుడు ఆరంభం అవుతుంది, ఎప్పటిలోగా పూర్తి అవుతుందని, టెండరు ప్రక్రియ గురించి వివరాలు గురించి అడగడం జరిగింది. ప్రీ క్వాలిఫికేషన్ టెండర్సుకు సంబంధించి already the process is over. క్వాలిఫైడ్ బిడ్డర్సుకు సంబంధించి, ఫైనాన్షియల్ బిడ్ తేది 4-2-2009 నాడు కోరడం జరిగింది. అంటే నిన్నటి రోజు. లాస్ట్ డేట్ 25 మార్చి, 2009. టెండర్సు ఫార్మాలిటీస్ కన్‌క్లూడ్ కావడానికి it may take another one month more. బహుశా ఏప్రిల్ చివరి నాటికి టెండర్స్ ప్రక్రియ పూర్తి అయిపోతే, మే, జూన్ ప్రాంతాలలో పనులు ఆరంభం అయ్యే అవకాశం వుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, ముఖ్యంగా ప్రధానమైన మలుపుల గురించి గౌరవ సభ్యులు చెప్పింది ఏదైతే వుందో ఆ ప్రధాన మైన మలుపులను ఏ విధంగా సరి చేయడం జరుగుతుందో అది చేస్తామని, భవిష్యత్తులో ప్రమాదాల నివారణ కూడా చేయడానికి తగు చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. ఈ రోడ్డు పాసింగ్ అయ్యే దారిలో కొన్ని గ్రామాలు కూడా వస్తున్నాయి. షామీర్‌పేట్, తుర్కపల్లి, వంటి మామిడి, గౌరారం, తిమ్మాయిపల్లి, ప్రజ్ఞాపూర్, నిమ్మలగూడ, కొడకండ్ల, ఇబ్రహీంనగర్, శనిగరం, గుండ్లపల్లి, అలుగునూరు, పెద్దపల్లి, రామగుండం, సిద్ధిపేట, కరీంనగర్ ప్రాంతాలలో సర్వీసు రోడ్లు కూడా ఏర్పాటు చేస్తున్నాం.

ఉ. 11.10

లైక్ నేషనల్ హై వే ప్రాతిపదిక న ఏవిధంగానైతే జాతీయ రహదార్లకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా సర్వీస్ రోడ్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందో, ఈ రాజీవ్ రహదారికి కూడా పూర్తి స్థాయిలో జాతీయ రహదారి స్టాండర్డ్స్‌తో ఈ రోడ్ల నిర్మాణం చేయబోతున్నాం కాబట్టి భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలను పూర్తి స్థాయిలో నివారించగ ల్గుతామనే ఒక అభిప్రాయాన్ని నేను వ్యక్తం చేస్తున్నాను. గౌరవ సభ్యులు యన్.హెచ్. నెం.9 విజయవాడ రోడ్డుకు సంబంధించి ఆందోళన వ్యక్తం చేశారు. ఇది గతంలో కూడా రెండు పర్యాయాలు సభలో చర్చకు వచ్చిన మాట వాస్తవం. దురదృష్టమేమిటంటే ఇప్పుడు యన్.హెచ్. నెం. 9 కు సంబంధించి ఫైనాన్షియల్ బిడ్ కూడా పిలవడం జరిగింది. ప్రీ క్వాలిఫికేషన్ టెండరు ప్రాసెస్ ఏదైతే వుందో, గతంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో, I believe, ఢిల్లీ హైకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత దానిపై మరల వారు సుప్రీమ్ కోర్టును ఆశ్రయించడం జరిగింది. Now the subject matter is pending in the Supreme Court. బహుశ ఈ నెలలో అందులో తుది తీర్పు వస్తుందని మేము భావిస్తున్నాం.

శ్రీ బి.మోహన్ రెడ్డి: మీరు మాట్లాడేది విజయవాడ రహదారినా?

శ్రీ టి.జీవన్‌రెడ్డి: అవును, విజయవాడ రోడ్డే. ప్రతి పర్యాయం, ఈ రోడ్డు ఏదైతే వుందో దాన్ని ఏవిధంగానైనా త్వరితగతిన చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి గారైన డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు కానివ్వండి, అట్లాగే కేంద్ర మంత్రి గారైన శ్రీ యస్. జైపాల్‌రెడ్డి గారు కానివ్వండి చొరవ చూపిస్తున్నప్పటికీ, కొన్ని సాంకేతిక కారణాల వల్ల పనులు జరగడంలో కొంత జాప్యం అవుతున్న మాట వాస్తవం. ఏది ఏమైనప్పటికి, ఖచ్చితంగా ఈ నెల గాని, మార్చి నెలాంతానికి దాన్ని ఓవర్ కం అయిపోయి, నిర్మాణపు పనులను ప్రారంభించడం జరుగుతోందనే విశ్వాసాన్ని నేను వ్యక్తం చేస్తున్నాను.

MR. CHAIRMAN: Members are expressing serious concern about N.H.9. Many time it has been discussed on the floor of the House also. But, the progress made in this direction is not satisfactory.

SRI T. JEEVAN REDDY: Yes. But, the subject matter is pending in the Supreme Court. అధ్యక్షా, మీరు కూడా న్యాయవాదే. మీకు తెలియనిదేముంది. When the subject matter is pending in the Supreme Court, we are helpless. రోడ్ల మరమ్మత్తులకు సంబంధించిన విషయంలో గౌరవ సభ్యులు, శ్రీ బి.మోహన్ రెడ్డి గారు చెప్పినట్టుగా రోడ్లు మరియు రహదార్ల శాఖకు సంబంధించి పూర్తి నాణ్యతతో రోడ్లను మెయింటెనెన్స్ చేయడానికి నిధుల కొరత లేదనే విషయాన్ని తెలియజేస్తున్నాను. దానికి తోడుగా ఇవాళ సి.ఆర్.ఎఫ్.ద్వారా కానివ్వండి, నాబార్డ్ ద్వారా కానివ్వండి, ఈమధ్యే రూరల్ రోడ్ డెవెలప్‌మెంట్ కు సంబంధించిగాని, పూర్తి స్థాయిలో రోడ్ల నిర్వహణకు ప్రభుత్వం కార్యక్రమాలను చేపడుతోందని నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, రోడ్ల మరమ్మత్తుల విషయంలో ఎక్కడైనా గౌరవ సభ్యుల దృష్టికి వచ్చినట్లైతే,వాటిని నా దృష్టికి తీసుకువస్తే, వాటిని పరిష్కరించడం జరుగుతుందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి: రోడ్ల మరమ్మత్తులకు నిధులు విడుదల చేయడం జరిగిందా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి: మరమ్మత్తులకు నిధులు విడుదల చేసాం. ఇప్పటికీ చేస్తున్నాం. పనులు జరుగుతున్నాయి. ఇంకా జరుగుతున్నాయి.

శ్రీ బి. మోహన్ రెడ్డి: ఏ మొత్తం మేరకు మరమ్మత్తుల విషయంలో నిధులు విడుదల చేశారో చెప్పండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి: నిధులు అవసరం మేరకు విడుదల చేయడం జరిగింది.

(సభలో నవ్వులు)

శ్రీ టి. జీవన్ రెడ్డి: లేదండి, నేనేమంటున్నానంటే ఇప్పుడు బిల్లుల చెల్లింపు అనే ప్రక్రియ కాంట్రాక్టర్ మరియు ప్రభుత్వం మధ్యన వున్నటువంటి ఒప్పందం. ఆ సంగతి మేము చూసుకుంటాం. దయచేసి మీరు రోడ్ల విషయాన్ని మాట్లాడండి. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే విషయాన్ని మేము చూసుకుంటాం. బిల్లులు చెల్లించే బాధ్యత మాది. ప్రభుత్వానిది. Definitely, we will take care of payment of bills to the contractors.

శ్రీ బి. మోహన్ రెడ్డి: ఆ విషయం గురించి కాదు. ఇంతవరకు రోడ్ల మరమ్మత్తుల విషయంలో ప్రభుత్వం ఎంత డబ్బు ఖర్చు చేసిందో తెలియజేయండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి: ఇప్పటికిప్పుడు ఆ సమాచారం నా వద్ద లేదు. కాబట్టి మరల ఆ విషయంలో మరొకసారి చర్చించుకుందాం. పూర్తి వివరాలతో ఆ విషయంలో రావడం జరుగుతుంది. గౌరవ సభ్యుల దృష్టికి నేను తీసుకువచ్చేదేమిటంటే, రాష్ట్రంలో ఎక్కడైనా రోడ్డు నాణ్యత లోపం వున్నట్టుగా వారు భావించినట్లైతే, దయచేసి వాటిని నా దృష్టికి గాని, సంబంధిత శాఖాధికారుల దృష్టికి గాని తీసుకువచ్చినట్లైతే, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టడం జరుగుతుందని నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, నేను గౌరవ మంత్రి గారికి ఒక్క విషయాన్ని మనవి చేస్తున్నాను. నా స్వంత గ్రామానికి సంబంధించి రోడ్డు మరమ్మత్తు విషయంలో ఎస్టిమేట్ వేసి అధికారులకు ఇచ్చిననూ, డబ్బులు లేవనే సాకుతో పనులు జరగలేదు.

శ్రీ టి. జీవన్ రెడ్డి: ఎవరు చెప్పారండి? ఆ విషయాన్ని పూర్తి వివరాలతో నాకు తెలియజేయండి. ఈ మధ్యే నల్లగొండ జిల్లా గురించి రివ్యూ పెట్టడం జరిగింది. విషయాలు మా దృష్టికి రాలేదు. మూసి నది వద్ద చేపట్టబోయే పనులను, బ్రిడ్జిని ఈ మధ్యనే ప్రారంభించడం జరిగింది. పనులు కూడా చురుకుగా కొనసాగుతున్నాయి. టెండర్లు పిలిచి, పనుల ప్రక్రియ నిలిచిన దానిపై కూడా రివ్యూలో చర్చించి, పనులు కొనసాగేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది. నేను చెప్పేదేమిటంటే, పనులు మధ్యలో నిలిచిపోయినట్టుగా మీ దృష్టికి వచ్చినట్లైతే వాటిని మా దృష్టికి తీసుకురండి. పనులు ఎక్కడైనా మిగిలిపోయి వుండవచ్చు. నేను కోరేదేమిటంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని నేను మరొకసారి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. థ్యాంక్యూ.

<u>మండలాలలో డిగ్రీ కళాశాలల ఏర్పాటు</u>

ప్రశ్న నెం. 27 (2227)

సర్వశ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, వి. భూపాల్‌రెడ్డి, కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్:

గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని కొన్ని మండలాలలో డిగ్రీ కళాశాలలు లేని విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ప్రభుత్వం అట్టి మండలాలలో డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని యోచిస్తున్న విషయం వాస్తవమేనా;

ఈ) అయితే, వాటి విధి విధానాలేమిటి?

ఉన్నత విద్యా శాఖ మంత్రి (రెడ్డివారి చెంగా రెడ్డి) :

అ) అవునండి.

ఆ) రాష్ట్రంలోని 541 మండలాలలో డిగ్రీ కళాశాలలు లేవు.

ఇ) మరియు ఈ) ఈ క్రింది నిర్ణయ ప్రమాణాల ఆధారంగా డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం మండలాలలను నోటిఫై చేసింది.

i) మండలాలు 2-3 మండలాల క్లస్టరుకు డిగ్రీ కళాశాల లేదు. అయితే, 100 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులయి ఉండడం.

ii) మండలాలలో ప్రస్తుతం ఉన్న డిగ్రీ కళాశాలలలో వాస్తవ అడ్మిషన్లు వాటి ఉమ్మడి ఇన్‌టెక్ సామర్థ్యం కంటే ఎక్కువగా ఉండడం లేదా ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులయిన వారి కంటే అధికంగా ఉండడం.

శ్రీ వి. భూపాల్‌రెడ్డి (మెదక్): అధ్యక్షా, నేను మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. ఏమిటంటే మేమడిగిన రెండు కాలేజీలు ఇచ్చిన మాట వాస్తవమే. కానీ వాటికి భవనాలు లేవు. నేను భవనాల కోసం విద్యా శాఖ వారికి సూచన చేయడం కూడా జరిగింది. ముఖ్యంగా రామచంద్రాపురం మండలంలో ఒక రైతు బజారు వున్నది. అది ప్రస్తుతం వాడకంలో లేదు. ఆ రైతు బజారు యొక్క విస్తీర్ణం నాలుగు ఎకరములు. అందున భవనాలు కూడా వున్నాయి. దాన్ని కళాశాలకు వాడుకున్నట్లైతే బాగుంటుందని నేను గతంలో సూచించాను. కాకపోతే ప్రభుత్వం రూ.20.00 లక్షలు ఖర్చు పెట్టి పార్టిషన్‌ల నిర్మాణం చేపట్టినట్లైతే, దాన్ని ఉపయోగంలోకి తేవచ్చు. అందుకనే నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని ఆ విషయంలో నిధులను విడుదల చేయాల్సిందిగా కోరుతున్నాను. ఇకపోతే పఠాన్‌చెరులో కూడా డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించింది. కానీ అక్కడ ఏ మాత్రం కళాశాల నిర్వహణకు అవకాశం లేని కారణాన, భవనాలు లేని కారణాన, నేను జూనియర్ కళాశాల యాజమాన్యంతో మాట్లాడి షిఫ్టు పద్ధతిన కళాశాలను నడిపించేటట్లు చేయడం జరిగింది. దానికి కూడా భవన నిర్మాణానికి నిధులు ఇచ్చినట్లైతే బాగుంటుందని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, గతంలో మనం విన్నవించిన కారణాన, గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో దాదాపు 38 డిగ్రీ కళాశాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఏర్పాటు జరిగిన మాట

వాస్తవం. కానీ డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్ల కొరత వున్నది. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఎంత మంది లెక్చరర్ల కొరత డిగ్రీ కళాశాలల్లో వుందో దయచేసి గౌరవ మంత్రి గారు సభకు తెలియజేయాలని నేను మీ ద్వారా కోరుతున్నాను. రెండవ విషయమేమిటంటే రాష్ట్ర వ్యాప్తంగా క్రొత్తగా యూనివర్శిటీలను నెలకొల్పారు. నిజామాబాద్ జిల్లాలో కూడా యూనివర్శిటీని ఏర్పాటు చేశారు. కానీ నిధులను విడుదల చేయడం లేదు. రాష్ట్రంలో కొన్ని యూనివర్శిటీలకు నిధులు విడుదల చేస్తున్నారు. కొన్నింటికి నిధులు విడుదల చేయడం లేదు. కాబట్టి రాష్ట్రంలో అన్ని యూనివర్శిటీలకు సమానంగా నిధులను విడుదల చేయాలని, అన్నింటి విషయంలో సమానంగా చూడాలని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, గత రెండు సంవత్సరాల నుంచి తెలంగాణలో వుండే కొన్ని ప్రాంతాల్లో కళాశాలలు లేవని చెప్పి ఎన్నో సార్లు తమకు విన్నవించుకున్నాం. తీరా, ఎన్నికలు రావడానికి నాలుగు నెలలకు ముందు మొత్తానికి 53 కళాశాల ఏర్పాటుకు అనుమతి ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. దానికి నేను ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కానీ, ప్రభుత్వం 53 కళాశాలను మంజూరు చేస్తూ, దానికి గ్రాంటు మాత్రం రూ. 40.00 లక్షలు మాత్రమే పెట్టారు. అందులో చూసినట్లైతే, ప్రభుత్వం, ఆ విషయంలో ఎంత సవతి తల్లి ప్రేమను చూపిస్తుందో, దాన్ని నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కళాశాలల ప్రిన్సిపల్స్‌కు ఫైనాన్షియల్ అధికారం కూడా ప్రభుత్వం ఇవ్వలేదు. అంటే దాని అర్థం కళాశాలలను ఎందు కోసం పెట్టినట్లో తెలియడం లేదు. విద్యార్థుల చదువు కోసం పెట్టారా? విద్యార్థులు చదువు విషయంలో అనేకమార్లు కళాశాలల చుట్టూ తిరిగిపోతున్నారని నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్లు, ప్రిన్సిపల్ కాంట్రాక్టు పద్ధతిన నియమించి, వారితో విద్యాబోధన చేయిస్తున్నారు. కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్లు, ప్రిన్సిపల్ కాంట్రాక్టే, భవనాలు కాంట్రాక్టే, అదే విధంగా విద్యార్థులను కూడా కాంట్రాక్టు పద్ధతిన తెచ్చుకున్నట్లైతే బాగుంటుందని నేను అనుకుంటున్నాను.

ఉ. 11.20

శ్రీ రెడ్డివారి చెంగారెడ్డి: అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 57 డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగింది. 2008-09వ సంవత్సరంలో 474 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లను నియమించడం జరిగింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫ్యాకల్టీ తక్కువ ఉన్న మాట వాస్తవమే. ఇప్పుడు 2008-09 సంవత్సరానికి ట్రైబల్ ఏరియాల్లో కూడా 5 కాలేజీలను, మిగిలినవి 57 మొత్తం 62 కొత్త కాలేజీలు పెట్టడం జరిగింది. 1994-2004 వరకు కేవలం 7 డిగ్రీ కాలేజీలను మాత్రమే వారు ఏర్పాటు చేయడం జరిగింది. డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు డిగ్రీ కాలేజీలు, యూనివర్శిటీలను ఎక్కువగా ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ చుక్కా రామయ్య : కాలేజీలను ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కానీ అక్కడ లెక్చరర్లు లేరు. రూ.40 లక్షలు ఇచ్చి కాలేజీ నడిపించాలంటే ఎట్లా?

శ్రీ రెడ్డివారి చెంగారెడ్డి : సాంక్షన్డ్ లెక్చరర్ పోస్టులు 5276. కాగా, అందులో 2500 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంట్లో 474 మంది కాంట్రాక్ట్ లెక్చరర్స్ రిక్రూట్‌మెంట్ కూడా మొదలు పెట్టబోతున్నాము. తొంద రగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకొంటున్నాము. ఫైనాన్షియల్ పరిస్థితి చూసుకొని తప్పకుండా రిక్రూట్ మెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

(అంతరాయం)

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, కాలేజీలు పెట్టినప్పుడు ఫైనాన్షియల్ రిసోర్సెస్ చూసుకోరా అని అడుగుతున్నాను.

శ్రీ వి. భూపాల్‌రెడ్డి : అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు సరైన సమాధానం రాలేదు. మంత్రి గారు స్పందించాలి.

శ్రీ రెడ్డివారి చెంగారెడ్డి : గౌరవ సభ్యులు చెప్పిన ఏరియాల్లో వీలైనంత వరకు త్వరగా అన్ని వసతులను కల్పించడానికి ప్రయత్నం చేస్తాము. 2008-09వ సంవత్సరానికి గాను ప్రతి కొత్త కాలేజీకి రూ. 33 లక్షలను అలాట్ చేశాము. అన్ని కాలేజీలను ప్రారంభించాము. ఒక్కో కాలేజీకి రూ.33 లక్షల చొప్పున ఇస్తున్నాము. ఇది గర్వించదగిన విషయమని తెలియజేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : ఇది అఫీషియల్ గా తీసుకోవచ్చా. లేకపోత తరువాత మేము ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేస్తాము. (మైక్ లేకుండా మాట్లాడారు)

MR. CHAIRMAN : It is left to you.

(అంతరాయం)

శ్రీ బి.మోహన్‌రెడ్డి: లెక్చరర్లు లేరు. వచ్చే మాసం నుండి పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయి.

**BENEFITS UNDER PASHU KRANTHI SCHEME**

Q.No.28 (2243)

**BASIC AMENITIES IN VILLAGES**

Q.No.29 (2229)

MR.CHAIRMAN: Q.No.28 and 29 are postponed at the request of the respective Members.

MR. CHAIRMAN: All Papers deemed to have been laid on the Table of the House.

**సభాసమక్షంలో ఉంచిన పత్రములు**

A copy of the Rules issued under Section-25 (1) of Andhra Pradesh Oil Palm (Regulation of Production and Processing) Act, 1993 (Act No.3 of 1993) as required under Section 25 (3) of the said Act.

అనధికార కార్యక్రమం

విషయము: హైదరాబాదులో సుప్రీంకోర్టు బెంచిని ఏర్పాటు చేయడం గురించి

MR. CHAIRMAN : Now, Mr. B. Kamalaker Rao will move the Non-Official Resolution requesting to establish a Supreme Court Bench at Hyderabad.

SRI. B. KAMALAKER RAO: Thank you Sir.

Sir, I beg to move "That this House recommends to the Central Government to establish a Supreme Court Bench at Hyderabad, Andhra Pradesh."

MR. CHAIRMAN: Motion moved.

SRI B. KAMALAKER RAO : Sir, the idea behind moving this resolution is to have a Supreme Court Bench in South India, especially at Hyderabad. Why because, people living in this part of the country are traveling all the way to our national capital Delhi to attend the cases in the Supreme Court of India. Sir, this is not only a cumbersome exercise but also involve heavy expenditure and consumption of cpmsoderable time.

Sir, at the end, none of the two parties who approached the court will not feel happy. Those who won the case come home weeping because they won the case at the cost of heavy expenditure and after spending so much of time and undergoing heavy physical strain. Those who lose the case will weep in the Court itself because they lost everything including the case. Sir, that is the reality.

Therefore, it is very necessary and essential to have a bench of the Supreme Court, here at Hyderabad for the larger convenience of the public.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, తీర్మానాన్ని అందరం బలపరుస్తాము. మీ నాయకత్వంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపిద్దాము. There is no dispute about it.

SRI B. KAMALAKER RAO : I will be happy.

శ్రీ మహ్మద్ జాని : అధ్యక్షా, సౌత్ ఇండియాలో సుప్రీం కోర్టు బెంచ్ కావాలి. అందరూ అగ్రీ అయితే యునానిమస్‌గా పాస్‌చేయండి సార్.

SRI B. KAMALAKER RAO: Thank you Sir.

శ్రీ రెడ్డివారి చెంగారెడ్డి : గతంలో శాసనసభలో ఏకగ్రీవంగా పాస్ చేశారని అనుకొంటాను. Presently it is not necessary. As and when the requirement arises, then we can ask for that. ఇప్పుడు అవసరం లేదని అంటాను.

శ్రీ మహ్మద్ జాని : సభ అంతా ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. మంత్రిగార్ని ఒప్పుకోమనండి.

మిస్టర్ ఛైర్మన్ : వారికి చెపితే అవసరం లేదంటున్నారు కదా.

శ్రీ మహ్మద్ జాని : సభ మొత్తం అగ్రీ అయింది. ఏకగ్రీవంగా తీర్మానం చేయడానికి అందరూ సిద్ధపడ్డారు.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖ పట్నం): ఈ విషయం గతంలో కూడా చర్చకు రావడం జరిగింది.

శ్రీ రెడ్డివారి చెంగారెడ్డి : నాకు అభ్యంతరం లేదు. కానీ ఇంతకు ముందు తీర్మానాన్ని పాస్ చేశాము. అది ప్రస్తుతం సుప్రీం కోర్టు పరిధిలో ఉంది. కాబట్టి, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ వారి ఆలోచనతో వారే నిర్ణయం చేయాల్సిన అవసరం ఉంది. ఇంతకు ముందే పంపించాము. They are at it.

శ్రీ దాడి వీరభద్రరావు : గతంలో కూడా చర్చించడం జరిగింది. అన్ని పార్టీలు ఆనాడు సభలోఇన్సిస్ట్ చేయడం జరిగింది. రిజొల్యూషన్ కూడా పాస్ చేయడం జరిగింది. ఛైర్మన్ గారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఆనాడు రాష్ట్రపతి గార్ని కూడా కలవడం, వారికి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించడం జరిగింది. సుప్రీం కోర్టు బెంచ్ హైదరాబాద్‌లో ఏర్పాటు కావాలనే డిమాండ్‌ని ఛైర్మన్ గారు కూడా చేయడం జరిగింది. ఏకాభిప్రాయంతో సుప్రీం కోర్టు బెంచ్ ఇక్కడ పెట్టాలని అందరూ చెప్పారు. ఈ విషయంలో మీకు మా సపోర్టు ఉంటుందని తెలి యజేస్తున్నాను.

ఉ. 11.30

SRI B. KAMALAKER RAO: Sir, through you I would like to bring to the notice of the House that recently I met Her Excellency, the President of India, Smt. Prathibha Patil when she was at Hyderabad and appraised her of our long pending demand, to have a Bench of Supreme Court at Hyderabad. She along with her husband Sri Shekhavat who himself is a great legal luminary advised me that instead of appealing individually, as a Legislator, it would be more appropriate if it comes in the form a resolution passed by the House. She also said that similar demands are there from all over the country, but they are not consistent and persistent in nature. So, in view of this consistency and persistency, through you, I would like to appeal to the House to have the resolution passed unanimously.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, వాస్తవం కూడా ఏదైతే వుందో మిత్రులు కమలాకర్ రావు మనవి చేసినట్లు హైదరాబాదు కేంద్రంగా సుప్రీం కోర్టు బెంచ్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత వుంది. గతంలో శాసన సభలో ఈ తీర్మానం పాస్ చేశాము. అయినప్పటికీ కౌన్సిల్‌లో కూడా పాస్ చేస్తే కూడా మంచిదే. చేయవలసిన అవసరం వుంది.

MR. CHAIRMAN: I would leave it to the House.

(At this juncture, the House unanimously expressed its opinion to have the resolution passed.)

MR. CHAIRMAN : Now, I will put the resolution to voting.

Now, the question is:

"That this House recommends to the Central Government to establish a Supreme Court Bench at Hyderabad, Andhra Pradesh."

(Pause)

The motion was adopted and the resolution was passed.

MR. CHAIRMAN: At 12-00 noon we are going to have presentation of Vote on Account by the Minister for Revenue. Tomorrow, we are going to take up discussion on Governor's Address.

Now, the House is adjourned to meet again at 12-00 noon.

(The House then adjourned at 11-37 AM to meet again at 12-00 noon on the same day.)

ఉ. 12.00

(టీ విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం 12.00 గంటలకు సమావేశమయింది)

(గౌరవ నీయులైన ఛైర్మన్‌గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.CHAIRMAN: Now, the Revenue Minister will present the Budget.

**2009 - 2010 సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక**
**(ఓట్ – ఆన్ – అకౌంటు) సమర్పణ :**

శ్రీ ధర్మాన ప్రసాదరావు (ఆర్థిక శాఖమంత్రి తరపున రెవిన్యూ శాఖమంత్రి): అధ్యక్షా, గౌరవనీయులైన ఛైర్మన్‌గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. శాసన సభలోను, శాసన మండలిలోనూ ఒకేసారి బడ్జెట్ ప్రవేశపెట్టవలసిన సాంప్రదాయాన్ని అనుసరించి, గౌరవనీయ ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కె.రోశయ్య గారి తరపున ఇక్కడ రెండవసారి ప్రవేశపెట్టడానికి మీరు అనుమతించినందుకు మీకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

**బడ్జెట్ ప్రసంగము 2009-10**
(Annexure)

MR.CHAIRMAN: The House is adjourned to meet again at 10.00 A.M. on Monday, the 9th day of February, 2009.

(The House then adjourned at 12.43 PM to meet again at 10.00 A.M. on Monday, the 9th day of February, 2009)